చందా వివరాలు

దిన పత్రిక 15 పైసలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4-62	రు. 5-00
3 నెలలకు	13-86	15-00
6 నెలలకు	27-72	30-00
సంవత్సరమునకు	55-44	60-00

ఆదివారం సంచిక 18 పైసలు

VISALAANDHRA Phone No. 75301

ఉదయం

★★★ Regd No. 203

విశాలాంధ్ర

204271



మా స్టాకిస్టులుగా నుండుటకు మీ కిష్టమేనా

సంపుటి 23 సంచిక 180 | విజయవాడ 26-9-73 బుధవారం | 4 పేజీలు 15 పైసలు

ద్రవ్యనిధి దేశాలలో తీవ్ర విభేదాలు

నైరోబీ సభకు కెన్యాట్టా ప్రారంభోత్సవం

నైరోబీ, సెప్టెంబరు 25

ద్రవ్యవ్యవస్థ సంస్కరణపై అంతర్జాతీయ ద్రవ్యనిధిలోని 126 సభ్యదేశాల మధ్య తీవ్ర విభేదాలు ఇక్కడ వెల్లడయ్యాయి.

20 దేశాల ఆర్థికమంత్రులు ఉపసంఘం నూతన ద్రవ్యవ్యవస్థ శాస్త్రీయ నమూనాను రూపొందించింది. అయితే దీని మేరకు ప్రతి సభ్యదేశమూ తనఆర్థిక సార్వభౌమాధికారంలో కొంత భాగాన్ని ద్రవ్యనిధికి వదలి పెట్టాల్సి ఉంటుంది. 1974 జూలై 31 నాటికి ఈ విషయమై తుది ఒప్పందానికి రావాలని గడువు విధించారు. అయితే విభేదాలన్నీ పరిష్కరించుకోవడానికి ఈ గడువు చాలదేమో అనుకుంటున్నారు.

కెన్యాట్టా ప్రారంభోత్సవం

ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి మహాసభలకు కీన్యా అధ్యక్షుడు జోమో కెన్యాట్టా నిన్న ఇక్కడ అధికారికంగా ప్రారంభోత్సవం చేశారు.

5 రోజులపాటు జరిగే యీ సభలకు 126 దేశాలనుండి 3500 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. ఇంత పెద్ద ప్రపంచ ద్రవ్య మహాసభ ఎన్నడూ జరగలేదు.

"ప్రస్తుత పంథాలో ప్రపంచం ఇక కొనసాగలేదు. అలాసాగితే కల్లోలంతప్పదు అని కెన్యాట్టా హెచ్చరించారు.

బడుగు దేశాలకు ముప్పు

1974 జూన్ నాటికి ప్రపంచబ్యాంకువద్ద రుణాల డబ్బు అయిపోతుందనీ, దీనితో భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఇండోనీషియా, చాద్, మారిటేనియా, సెనెగాల్ అప్పర్‌వోల్టా, నైగర్, మాలివంటి దేశాలు సంక్షోభంలో పడతాయని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు మెక్ నమారా చెప్పారు.

ప్రముఖ పారిశ్రామిక దేశాలు అంతర్జాతీయ అభివృద్ధి సంస్థానికి (ఐ. డి. ఎ. ప్రపంచ బ్యాంకు అనుబంధ సంస్థ) రుణాలు అందించడంలో జాప్యం చేస్తున్నాయన్నారు. 1974-78 కి అమెరికా 22 బిలియన్ డాలర్ల రుణం ఇస్తుందని చెప్పారు.

ప్రపంచవ్యాప్త ద్రవ్యోల్బణ సంక్షోభం నివారించేందుకు పెద్ద పారిశ్రామిక దేశాలన్నీ తరచు సమావేశాలు, ద్రవ్యనిధి కొత్త మేనేజింగ్ డైరెక్టర్, నెదర్లాండ్స్ మాజీ ఆర్థికమంత్రి అయిన జాన్ విట్టేవీన్ అన్నారు. ముడిపదార్థాల సరఫరా తగ్గి పోతున్నందున త్వరలోనే ప్రపంచ ఉత్పత్తి పడిపోయే ప్రమాదం వున్నదన్నారు.

అభివృద్ధి సంస్థానికి నిధులివ్వడంలో పెద్దదేశాల అశ్రద్ధ గురించి మెక్‌నమారా విమర్శించారు. వర్తమాన దేశాల ప్రతినిధులు హర్షించారని ఏ.టి.ఐ. కథనం

ఖమ్మంలో సబ్ కలెక్టరు ఘెరావ్

3 వేల మంది రైతులచే

ఖమ్మం, సెప్టెంబరు 25

తగినన్ని ఎరువులను కంట్రోలు ధరలకు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ మూడు వేల మందికిపైగా రైతులు ఖమ్మంజిల్లా సబ్ కలెక్టరు శ్రీ హరినారాయణను గాంధీ చౌక్ సమీపంలో నేడు ఘెరావో చేశారు.

పోలీసులు రైతులను చెదరగొట్టారు.

కొద్దిరోజులలో మరికొన్ని ఎరువులపంపిణీ కేంద్రాలు ఏర్పాటుచేస్తామని సబ్‌కలెక్టరు రైతులకు హామీ యిచ్చారు.

పంచదార మిల్లుల జాతీయానికై డిమాండ్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25

ఉత్తరప్రదేశ్, బీహారులలో పంచదార మిల్లులను జాతీయం చేయాలని అఖిలభారత చెరకు ఉత్పత్తిదారుల సంఘం డిమాండ్ చేసింది.

కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్‌కు అందజేసిన మెమొరాండంలో పైవిధంగా డిమాండ్ చేశారు.

చెరకు క్వింటాల్ ఒకటికి రు. 15 లుగా పట్టబద్ధ కనీస ధరను నిర్ణయించాలని, చెరకు ఉత్పత్తి దారులకు వరవడి కౌశల్యాలు కల్పించాలని, సరైన కాలంలో రైతులకు ఎరువులు సరఫరా చేయాలని మెమొరాండంలో కోరారు.

షట్పూత్రపథకానికి మరికొందరి తోడ్పాటు

హైదరాబాద్, సెప్టెంబరు 25

ఆంధ్రప్రదేశ్ సమస్య పరిష్కారానికి ఢిల్లీ చర్చలలో రూపొందించిన షట్పూత్ర పథకంపట్ల మరికొంతమంది ప్రముఖులు తమ ఆమోదం తెలిపారు.

నలుగురు మాజీమంత్రులతో సహా అరుగురు లెజిస్లేటర్లు ఒక ప్రకటనచేస్తూ ఈ షట్పూత్ర పథకం తెలుగు మాట్లాడే ప్రజలందరి పురోభివృద్ధికి ఉద్దేశించబడిందని హర్షించారు.

బలహీన వర్గాల హక్కులు సాధించుకోవాలంటే శ్రీమతి గాంధి వెనక సమైక్యంగా నిలవాలని వారు పేర్కొన్నారు.

శ్రీయుతులు అనగాని భగవంతరావు, సి. హెచ్. దేవానందరావు, కె. భీమ్‌రావు, లుకలాపు లక్ష్మణదాసు, (మాజీమంత్రులు) ఎం. ఎస్. పి. ప్రసాదరావు, పై. చెన్నయ్యలు ఈ ప్రకటన చేశారు.

పాంచజన్యం ప్రభృతుల ప్రకటన

శాసనమండలిలో మాజీ చీఫ్ విప్ శ్రీ టి. పాంచజన్యం, శ్రీ వి. సుబ్బారావు, శ్రీ టి. వెంకటస్వామి, కె. రామయ్యలు ఒక ప్రకటన చేస్తూ ఈ సూత్రం గనక సక్రమంగా అమలు జరిగితే సమైక్యత సమానత్వం, న్యాయం సాధింపబడతాయని పేర్కొన్నారు. కేంద్ర విశ్వవిద్యాలయం నిర్మాణం ఉభయ ప్రాంతాల వారికి గొప్ప లాభం అని వారు తెలిపారు.

ప్రాంతీయంగా సరిగ్రమంగా అభివృద్ధికి 200 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సూత్రాల అమలును గురించి ఎన్నటికన్నుడు లెజిస్లేచర్ కమిటీ సమీక్ష జరపాలని వారు సూచించారు.

నలుగురు శాసనసభ్యుల ప్రకటన

ప్రస్తుత పరిస్థితులలో షట్పూత్ర పథకం ఉత్తమమైనదని శాసన సభ్యులు శ్రీయుతులు వి. జగపతిరావు, ఏ. రామచంద్రారెడ్డి, రహమత్ అలి, జి. ఈశ్వర్‌లు హర్షం ప్రకటించారు. షట్పూత్ర పథకానికి వారు తమ ఆమోదాన్ని ప్రకటించారు.

ప్రజల మనసులలో ఏర్పడిన అన్ని అపోహలు, అపనమ్మకాలను ఈ పథకం తొలగింపగలదని భావించారు. గతాన్ని మర్చిపోయి రాష్ట్ర సమగ్రాభివృద్ధికిగాను ఈ పథకాన్ని స్వీకరించాల్సిందిగా రాష్ట్రంలోని ఉభయ ప్రాంతాల ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు.

ఆందోళన వద్దనులను చేపట్ట వద్దని రెండు ప్రాంతాలలోని విద్యార్థులకు, ఎన్.జి.ఓలకు వారు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలోని వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి ఉదారంగా సహాయపడిందిందుకు గాను కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రజలను సంతృప్తి పరచేందుకుగాను, రాజధాని నగరం అభివృద్ధికి, వెనుకబడ్డ జిల్లాల అభివృద్ధికి కొన్ని ప్రత్యేక పథకాలను చేపట్టి వాటికి నిధులు మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

అనంతశయనం అయ్యంగార్

ఆంధ్ర సమస్య పరిష్కారానికి షట్పూత్ర పథకం ఎంతో ప్రయోజనకరమైనదని లోకసభ మాజీ స్పీకరు, ప్రముఖ కాంగ్రెస్‌నాయకులు శ్రీఅనంతశయనంఅయ్యంగారు నేడు తెలిపారు. ఏ పథకమైనా అందరికీ సంతృప్తికలగచేయగలదనీ, అది యిచ్చి పుచ్చుకునే ధోరణిలో, సమంజస వైఖరితో వుండాలని అన్నారు.

ప్రస్తుత పరిస్థితులలో ఈ షట్పూత్ర పథకం ఉత్తమమైనదిగా వుందని అన్నారు.

ప్రజలందరు ఈ షట్పూత్ర పథకాన్ని అంగీకరించి, రాష్ట్ర సమైక్యతను కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

తిరుపతి మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్, శాసన మండలి సభ్యులు శ్రీ పి. ఎస్. గురవారెడ్డి ఒక ప్రకటనలో ఆంధ్ర, తెలంగాణా అనే విభేదాలు లేకుండా, రాష్ట్రంలోని ప్రజలందరూ సమానంగా సమాదరింపబడాలనీ, రాష్ట్ర సమైక్యతను కాపాడవలసిందిగాను ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మరో నలుగురు కాంగ్రెస్ లెజిస్లేటర్ల హర్షం

ఉభయ ప్రాంతాల ప్రజల ప్రయోజనాలను, ఆశలను, భావాలను సంతృప్తిపరచిన షట్పూత్ర పథకాన్ని ఆమోదించవలసిందిగా నలుగురు కాంగ్రెస్ లెజిస్లేటర్లు నేడు హైదరాబాద్‌లో ఒక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

తెలుగు మాట్లాడే ప్రజల ఐక్యతను, సమగ్రతను పరిరక్షించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇది ఉత్తమ పరిష్కారమని వారు పేర్కొన్నారు.

సంతృప్తికరమైన పరిష్కారాన్ని రూపొందించినందుకు కేంద్ర నాయకులను అభినందిస్తూనాట్రాంలో ప్రజా ప్రభుత్వాన్ని సత్వరమే నెలకొల్పేందుకు తర్కాలు తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ప్రకటనపై సి. హెచ్. వెంకటరత్నం, డి. సత్యనారాయణరెడ్డి, జి. మహాలక్ష్మి, శ్రీమతి భానుమతిలకం సంతకాలు చేశారు.

వెంకట్రామయ్య ప్రభృతుల హర్షం

కాంగ్రెసు సోషలిస్ట్ ఫ్రంట్ నాయకులు టి. వెంకట్రామయ్య, కె. రాజగోపాలరావు, ఎ. సుబ్బారెడ్డి, డి. వీరయ్యలు ఢిల్లీలో ఒక సంయుక్త ప్రకటన చేస్తూ ప్రస్తుత పరిస్థితిలో ఉత్తమ పరిష్కారం షట్పూత్ర పథకమన్నారు.

పథకం రాష్ట్ర సమైక్యతను కాపాడటమే కాక రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

మరికొంతమంది హర్షం

శాసన మండలిసభ్యులు, రాష్ట్ర కోపరేటివ్ షుగర్‌ఫ్యాక్టరీల పెడరేషన్ అధ్యక్షులు శ్రీ యన్. ఏ. వీరరాఘవులనాయుడు, కాంగ్రెస్ శాసన సభ్యులు శ్రీ పైవుల్లాబేగ్, కార్వేటినగర్, వంగవీటి వంచాయతీ సమితుల అధ్యక్షులు వరదారెడ్డి, వి. రాధాకృష్ణన్, వెంకటేశ్వర యూనివర్సిటీ సెనెట్ సభ్యులు శ్రీ సిద్ధయ్య నాయుడులు ఒక సంయుక్త ప్రకటన చేస్తూ షట్పూత్రపథకం మూడు ప్రాంతాల ప్రజలకు ప్రయోజనకరమని అన్నారు.

రాష్ట్ర ప్రజలు మొత్తం పథకానికి తోడ్పాటు ప్రకటించగలరనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

"విరసన దినం"నాడు ఉద్యోగులు భోజన విరామసమయంలో ప్రదర్శనలు జరుపుతారని అన్నారు.

తెలంగాణా ఉద్యోగుల అసోసియేషన్ల యూనియన్ల సమాఖ్యకూడా సెప్టెంబరు 28న "విరసన దినాన్ని పాటించాలని తన శాఖలన్నింటికి సెలవు యిచ్చింది.

ఖాశిం అలీఅబిద్, డీన్‌ల హర్షం

ఆంధ్రప్రదేశ్ జమాయత్-ఉల్-ఉలేమా సభ్యులు యిద్దరు శ్రీ ఖాశిం అలీఅబిద్ (పార్లమెంటు సభ్యులు) డాక్టర్ ఎ. ఆర్. డీన్ (శాసన సభ్యులు) షట్పూత్ర పథకంపట్ల హర్షాన్ని వెల్లడించారు. పథకాన్ని చిత్తశుద్ధితో అమలు పరచినట్లయితే ఉభయ ప్రాంతాల ప్రజల ప్రయోజనాలు పరిరక్షించబడతాయని వారొక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ పథకం దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి రాష్ట్ర సమైక్యతను కాపాడగలదని తెలిపారు.

విశాలఉక్కు కర్మాగారం, పోలవరం ప్రాజెక్టులను సత్వరం పూర్తిచేయటానికి వెంటనే చర్యలుతీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

7 గురు తెలంగాణా యం. పి. ల ప్రకటన

షట్పూత్ర పథకం వాస్తవమైనదిగాని, ఆదరణాత్మకమైనదిగాని కాదని, అనుబంధ

[మిగతా 2 వ పేజీలో]

న్యాయవాదులచే కోర్టుల బహిష్కరణ

ప్రదర్శన

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, సెప్టెంబరు 25

విజయవాడలో నేడు కొంతమంది న్యాయవాదులు షట్పూత్ర పథకానికి నిరసనగా కోర్టులను బహిష్కరించారు.

న్యాయవాదులతోపాటు న్యాయవాదుల గుమస్తాలుకూడ బహిష్కరణలో పాల్గొన్నారు.

బహిష్కరణ అనంతరం 40 మంది వకీళ్లు ధరించిన న్యాయవాదులు, క్లీనరు గుమస్తాలు ప్రధాన వీధులలో ప్రదర్శన జరిపారు.

'ప్రత్యేక ఆంధ్రను సాధిస్తాం', 'షట్పూత్ర పథకాన్ని తిరస్కరిస్తున్నాం' అని నినాదాలు యిచ్చారు. శ్రీ గొట్టిపాటి మురళీమోహన్ యీ ప్రదర్శన అగ్రభాగాన ఉన్నారు.

పోస్టాఫీసుకు నిప్పు

వేర్పాటువాదుల చర్య

వరంగల్, సెప్టెంబరు 25

హనుమకొండ క్రాస్‌రోడ్డువద్దగల పోస్టాఫీసుకు ప్రత్యేక తెలంగాణావాదులు నేడు తెల్లవారు జామున నిప్పు పెట్టారని నేడిక్కడ అధికార వర్గాలు తెలియజేశాయి.

అగ్నిమాపక దళాలు ప్రమాద స్థలానికి వెళ్ళి మంటలను అర్పివేశాయి. పోస్టాఫీసులోని సామాను కాలిపోయిందని అధికార వర్గాలు తెలియజేశాయి.

వేర్పాటువాదులు, తెలిపివున్న కిటికీల నుండి పోస్టాఫీసులో ప్రవేశించి నిప్పుపెట్టారు. సంచార గస్తీదళాలను ఏర్పాటు చేశారు. అన్ని పోస్టాఫీసులవద్ద స్థానిక పోలీసులను కావలా వుంచారు.

హనుమకొండ పోలీసు స్టేషనులో కేసును నమోదు చేశారు.

శ్రీనగర్‌కు ప్రధాని ప్రయాణం నేడే

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25

మూడు రోజులపాటు విశ్రాంతి తీసుకొనే నిమిత్తం ప్రధాన మంత్రి శ్రీమతిగాంధీ నేడు యిక్కడనుండి శ్రీనగర్‌కు బయలుదేరి వెళతారు. సెప్టెంబరు 28న ఆమె తిరిగి ఢిల్లీ వస్తారు.

ప్రధాని ఎన్నికపై విచారణ వాయిదా

అలహాబాదు, సెప్టెంబరు 24

రాయ్‌బరేలీ నియోజకవర్గం నుండి లోక్‌సభకు జరిగిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నికను సవాల్ చేస్తూ ఆర్. కె. నారాయణ్ పిటిషన్ దాఖలుచేశారు. దానిపై అలహాబాదు హైకోర్టు జడ్జి శ్రీ వాట్సల్ విచారణను అక్టోబరు 29కి వాయిదా వేశారు.

జకోస్లావేకియాచే దౌత్యసంబంధాలు రద్దు

ప్రేగ్, సెప్టెంబరు 25

జకోస్లావేకియా నేడు చిలీతో దౌత్య సంబంధాలను రద్దుచేసుకున్నదని ప్రేగ్ రేడియో ప్రకటించింది.

ఇజ్రాయిల్ గుర్తింపు

న్యూయార్క్, సెప్టెంబరు 25

చిలీ సైనిక నియంతృత్వ ప్రభుత్వాన్ని ఇజ్రాయిల్ గుర్తించినట్లు జెరూసలెమ్‌లో ఇజ్రాయిల్ విదేశాంగ ప్రతినిధి తెలిపారని టాస్ తెలియజేసింది.

ఆహారధాన్యాల వెలికితీత ఉద్యమం కొనసాగింపు

భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్.ఎ. డాంగే ఉద్ఘాటన

బొంబాయి, సెప్టెంబరు 25

ఆహారధాన్యాల వెలికితీత ఉద్యమాన్ని కొనసాగిస్తామని భారత కమ్యూనిస్టుపార్టీ ఛైర్మన్ శ్రీ యస్.ఎ. డాంగే నేడిక్కడ తెలియజేశారు.

వందలు దాటి వందినప్పటికీ ప్రభుత్వం ధరలను తగ్గించలేదన్న విషయంలో ఎలాంటి సందేహం లేదని యు.యస్.ఐ. విలేకరితో మాట్లాడుతూ తెలిపారు.

పెట్టుబడిదారీ విధానాన్ని సమర్థించే వారితో, ఆక్రమ లాభార్జనపరులతో బహిరంగంగా కొమ్ముగాచే వారితో మంత్రివర్గాలు, పౌర సత్రీసులు నిండిపోయి వున్నాయని అన్నారు. పోరాటాలను, ఆందోళనను తీవ్రతరం చేయనిదే, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజల దాహాలను నివారించడం సాధ్యం కాదని అన్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపట్ల తమ పార్టీ "విమర్శ, సహకార" విధానాన్ని కొనసాగించగలదని చెప్పారు.

సూత్రరహితమైన పొత్తు

మార్క్సిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీలమధ్య ఇటీవల ఏర్పడిన పొత్తు సూత్రరహితమైనదని విమర్శించారు.

"ఇందిరాగాంధీపట్ల ద్వేషం, చైనాపట్ల ప్రేమ, సోవియట్ వ్యతిరేక, కమ్యూనిస్టుపార్టీని దూషించడం" ఈనాలుగు నినాదాల ప్రాతిపదికపై ప్రధానంగా ఈ పొత్తు ఏర్పడిందని అన్నారు. నినాదాల ప్రాతిపదికగా ఎలాంటి ఒప్పందం మనకాలదని చెప్పారు.

పై నినాదాలను అంగీకరించే వారెవరితోనైనా, పార్లమెంటులోగాని, వీధులలోగాని చేతులు కలపటానికి ఈ రెండుపార్టీలు సిద్ధంగా వున్నాయని విమర్శించారు.

కేరళలోగల ఐక్యసంఘటన, కాంగ్రెసు పార్టీల ప్రభుత్వాన్ని కూలద్రోయాలన్నదే ఈ రెండుపార్టీల ప్రధాన లక్ష్యమని విమర్శించారు. అభివృద్ధినిరోధక శక్తుల మద్దతుతో జాతీయ ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యంచేసి దేశంలో విప్లవాన్ని తీసుకరావాలన్నది వారి మహత్తర పథకమని అన్నారు.

అయితే విప్లవాన్ని, హింసా మార్గాల ద్వారా తీసుకరావాలా లేక అహింసాయుత మార్గాలద్వారా తీసుకరావాలా అన్న విషయంలో ఈ రెండు పార్టీలకు కొన్ని మినహాయింపులున్నాయని చెప్పారు.

శ్రీమతి అలెండీకి ప్రధాని లేఖ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25

సాల్వడార్ అలెండీ దుర్మరణంపట్ల సానుభూతి తెలుపుతూ మేడమ్ హోర్టెన్సియా అలెండీకి ప్రధాని శ్రీమతి గాంధీ ఒక లేఖ పంపారు.

"అలెండీ విషాద మరణవార్త దిగ్భ్రమ కలిగించింది. స్వేచ్ఛ, గొప్ప విలువలు మానవతా, చైతన్యాలను గౌరవించేవారంతా ఆయన మృతికి అంజలి ఘటించాలి. ఆశయాలకు అంకితమయ్యాడాయన. ఆయన సాహసం, విశ్వాసాలవల్ల మన యుగంలోని మహత్తర నాయకులలో ఒకడయ్యాడు"

బీహార్ మంత్రివర్గ విస్తరణ

22 మంది కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం

పాట్నా, సెప్టెంబరు 25

బీహార్‌లో శ్రీ అబ్దుల్ గఫూర్ నాయకత్వాన గల మంత్రివర్గం నేడు విస్తరించబడింది. నేడు 8 గురు క్యాబినెట్ మంత్రులు, 13 మంది స్టేట్ మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు.

రాజభవన్‌లో జరిగిన ఉత్సవంలో గవర్నర్ శ్రీ ఆర్. డి. భండారే ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించారు. నేడు 22 మంది కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేయటంతో రాష్ట్ర మంత్రివర్గం సంఖ్య 37 కు పెరిగింది.

శ్రీయుతులు కేదార్‌పాండే, యల్. ఏ. సాహి, టి. టోప్రా, దాలేశ్వర రామ్ బిందేశ్వరిదుబే, రఫీక్ అలంలు నేడు క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారంచేశారు.

శ్రీయుతులు నాగినరాయ్, బాపేశ్వర్ దేవ్, నీతీశ్వర ప్రసాద్‌సింగ్, చౌదరి సాహుద్దీన్, దినేష్ కుమార్‌సింగ్, హుసేనాబాద్ చౌబే, ప్రిత్వీ మండ్ కిస్కు, కరీద్ అన్సారి, రాంశ్రీప్రసాద్ సింగ్, సదానంద్ సింగ్, ఏ. యన్. సిన్హా, హుసంత్ కుమార్ ఝా, రాధానందన్ ఝా, బుద్ధదేవ్‌సింగ్, శ్రీమతి మనోరంజాపాండే, కుమారి రాజేశ్వరి ప్రసాద్ దాస్‌లు నేడు స్టేట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

పాత్రికేయుల బహిష్కరణ

రాజభవన్ ముఖద్వారం వద్దగల సార్జంట్ మేజర్ కొంతమంది పాత్రికేయులపై చేయి చేసుకొన్నందుకు నిరసనగా బీహార్‌లోనూ, కేంద్ర మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవాన్ని పాత్రికేయులు బహిష్కరించారు.

ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించేందుకు గవర్నర్ శ్రీ ఆర్. డి. భండారే లేవగానే ఒక పాత్రికేయుడులేచి తనను తన సహచరుడను సార్జంట్ మేజర్ బూతులు తిరుగుతూ చేయిచేసుకున్నారని, అందువల్ల తాము ఈ ఉత్సవాన్ని బహిష్కరిస్తున్నామని తెలిపారు.

తరువాత పాత్రికేయులందరు వాకౌట్ చేశారు.

ఆరుగురు అతివాద నాయకుల హత్య

కమ్యూనిస్టు, సోషలిస్టు నాయకులకై చిలీ సైనికముఠా వేట

శాంటియాగో, సెప్టెంబరు 25

రాజధాని శాంటియాగో ప్రాంతంలోని శాన్ ఆంటోనియోలో అరుగురు అతివాద రాజకీయ వైరీలను శనివారం సైనికులు కాల్చి చంపారు.

మృతులలో నలుగురు శాన్‌ఆంటోనియో రేవు కార్మిక యూనియన్ నాయకులు, అధ్యక్షుడు అలెండీ అంగరక్షకుడు, మరొకరు విప్లవ 'మిర్' పార్టీ సభ్యుడు.

వారు "పారిపోవడానికి ప్రయత్నిస్తూండగా" కాల్చి చంపినట్లు స్థానిక సైనికాధికారి చెప్పారు.

10 ఇళ్ళు దిగ్బంధం

శాంటియాగోలో 10 ఇళ్ళను సైన్యం నిన్న చుట్టుముట్టింది. సైనికముఠా అతి ముఖ్యమైన వ్యక్తులుగా ప్రకటించబడిన కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లూయీ కార్వాలాన్, సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి కార్లోస్ అల్టమిరానోల్ కోసం సైన్యం విపరీతంగా గాలిస్తోంది. 11 వ తేదీన సైనిక కుట్ర. 14 వ తేదీన మార్క్సిస్టుపార్టీలపై నిషేధం విధించిన అనంతరం వారిద్దరూ అంతర్ధాన మయ్యారు.

శాంటియాగోలో సైన్యం చుట్టు ముట్టిన ఇళ్ళలో గరంలోఅలెండీప్రభుత్వానికి చెందిన అధికారులుండేవారు. చాలమంది విదేశీయులు కూడా అక్కడ ఉండేవారు.

అమెరికా గుర్తింపు

శాంటియాగో, సెప్టెంబరు 25

చిలీలో వామపక్ష ప్రభుత్వాన్ని కూలదోసి అధికారం హస్తగతం చేసుకున్న సైనిక నియంతృత్వ ప్రభుత్వాన్ని అమెరికా నిన్న అధికారికంగా గుర్తించింది.

చిలీవిదేశాంగశాఖ ప్రతినిధి నేడు ఈవిషయం తెలిపారు. కొత్త ప్రభుత్వాన్ని గుర్తించగలమని హైతి, బెలిజాలా, పనామాకూడా నొక్కి చెప్పినట్లు అమెరికన్ డయాడ్‌కు తెలిపాయట.

ఈఘటనకు బాధ్యులెవరు?

ఈ నెల 19 న పెద్దపల్లి పోలీసు స్టేషన్‌లో అప్పగింపబడిన బాషా అనే హోటల్‌లో పనిచేసేదాలాని శవం స్టేషన్ ప్రక్కనున్న బావిలో ఆర్. డి. ఓ. సమక్షంలో తేలియాడింది. దాలాని రెండు చేతులు చెక్క అరదండాలు వేసి బోర్‌టుంబోదిగించివున్నాయి. ఈఘటనకు పట్ల పట్టణంలో తీవ్ర సంచలనం ఏర్పడింది. దాని అధికారులు యీ తీవ్రతను గమనించకుండగా అపోహాపూర్వక విచారణ జరుపుతూ నేరమంతా దాంబే స్వీట్‌హోం వారిదే అన్నట్లు విరూపించటానికి ప్రయత్నిస్తున్నట్టు తెలియవచ్చింది. ఈ ఘటన వాస్తవాలు బయటకు రావాలంటే న్యాయ విచారణ జరిపించితీరాలని పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఆర్. రామస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు.

(ఈ వార్త 22 వ తేది సంచికలో యిచ్చాం —సం)



విశాలాంధ్ర

1973 సెప్టెంబరు 26 బుధవారం

రైతాంగ ఉద్యమం

గత వారం భటిండాలో (పంజాబ్) జరిగిన అఖిలభారత రైతు సంఘ 21 వ మహాసభ సుసంఘటితమైన ప్రగతిశీల రైతు ఉద్యమానికి ప్రతీక.

ఈ మహాసభ జరిగే సమయంలో భారత దేశంలో ఆందోళనకరమైన, సంక్లిష్టమైన పరిస్థితులు నెలకొని వున్నాయి. పాలకవర్గం ఒకప్రక్క "అధికోత్పత్తి, స్వయం సమృద్ధి. స్వావలంబన" అంటూ పూకదంపుడుపన్యాసాలు చేస్తూనే పెట్టుబడిదారీ అభివృద్ధి పంథాను అనుసరిస్తున్నది. ఫలితంగా అన్ని రంగాలలోనూ సంక్షోభం తాండవిస్తున్నది.

పేద, ధనిక వర్గాల మధ్య అంతరాలు తగ్గకపోగా, అనునిత్యం పెరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో కొనసాగుతోన్న భూస్వామ్య అవశిష్టాలకు నిదర్శనంగా సాంఘిక పీడన, దోపిడీలు యింకా యథేచ్ఛగా రాజ్యం ఏలుతున్నాయి. ఆకలి, దారిద్ర్యం, నిరుద్యోగం గురించి చెప్పనవసరంలేదు.

భూస్వాములు,తిండిదొంగలకు కళ్ళాలు వదిలేసిన ఫలితంగా పరాన్నభుక్కులైన యీ శక్తులు సన్నకారు రైతుల, వ్యవసాయ కార్మికుల మూల్గులు పీల్చి వారిని పిప్పిచేస్తున్నాయి. పాలకపార్టీ, అలాగే ప్రభుత్వ యంత్రాంగంపై గట్టిపట్టు సంపాయించిన భూస్వామ్యవర్గాలు, భూసంస్కరణ చట్టాలను కాగితాల కట్టలుగా వుంచడంలో కృతకృత్యమైనాయి. ఒక్క కేరళ మినహా అనేక రాష్ట్రాలలో ప్రగతిశీల భూసంస్కరణలు అమలు పరచబడలేదు. ఈనాటివరకు మిగులుభూమిగా ప్రకటించబడిన 25 లక్షల ఎకరాలలో కూడా కేవలం 10 లక్షల ఎకరాలు మాత్రమే పంపిణీ చేయబడింది.

వేదఖళ్ళకు స్వస్తి జరగలేదు, వ్యవసాయ కార్మికునికి అర్థాకలి తప్పలేదు. కౌలుదారుకు తాము సాగుచేసుకొన్న భూమిమీద యాజమాన్య హక్కు దక్కలేదు. వడ్డీవ్యాపారులు, గుత్తపెట్టుబడిదారుల కబంధ హస్తాలలో సన్నకారు రైతులు నలిగి నజ్జు నజ్జు అవుతూనేవున్నారు. ఇవన్నీ దోపిడివర్గాలకు రాయితీలు కల్పించి, వారి పాదసేవచేసే పాలకవర్గం యిచ్చే "వరాలు"తప్ప మరేమీ కాదు.

అలాగే వ్యవసాయరంగంలో పెరుగుతోన్న పెట్టుబడిదారీ సంబంధాలకు సంకేతమైన"సస్య విప్లవం" ఆహార పరిస్థితిని కానీ, అధికధరల పరిస్థితినిగానీ ఏమాత్రం మార్చలేకపోయింది.

గోధుమ టోకువ్యాపారం స్వాధీనం చేసుకున్నప్పటికీ అమలుకు వచ్చేసరికి బడా వ్యాపారవర్గాలు, బడా భూస్వాములు కాంగ్రెస్‌పార్టీ, రాష్ట్ర ప్రభుత్వాలు' పరిపాలనా యంత్రాంగంలోని అభివృద్ధి నిరోధకులు తూట్లు పొడిచాయి. బియ్యం టోకు వ్యాపారం స్వాధీనంతోపాటు యితర ఆహార ధాన్యాల టోకు వ్యాపారం స్వాధీనం ప్రతిపాదనలు వెనక్కు నెట్టబడినాయి. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి నిరోధకుల వత్తిడికి లొంగిపోయింది.

ప్రధానంగా వ్యవసాయక దేశమైన మన భారతదేశం మొత్తం జనాభాలో 43 శాతంగా వున్న రైతులు, 26శాతంగా వున్న వ్యవసాయ కార్మికులపై ఎంతో బాధ్యతవుంది. సమూలమైన సాంఘిక, ఆర్థిక విప్లవాత్మక సంస్కరణల కోసం గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించ వలసిన క్రియాశీల పోరాటాల్లో రైతుల, వ్యవసాయ కార్మికుల సమిష్టి పోరాటాలు అవశ్యం అవుతాయి.

ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవడం, అవసరాలకు పోను మిగిలిన మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వం తన ఏజన్సీలద్వారా కొనుగోలుచేసేవిధంగా, చిన్నకమతాల వారిని మినహాయించి ఉత్పత్తిదార్లపై క్రమానుగత లేవీ విధించేందుకు సమైక్య ప్రజా ఉద్యమాన్ని నిర్వహించాలి.

ప్రగతిశీల భూసంస్కరణల అమలు, ఇరిగేషన్, విద్యుత్ సౌకర్యాలు,ఎరువులు,విత్తనాలు మొదలైన వ్యవసాయ వినిమయ సరుకులు, పెట్టుబడులు చౌకగా సరఫరా చేయించుకొనేందుకు రైతు సంఘాలు ఐక్యపోరాటాన్ని నడపాల్సిన అవశ్యకత వుంది.

దొంగనిల్వలు, బ్లాక్ మార్కెట్టుదారులు, తిండి దొంగలకు వ్యతిరేకంగా జరిగే దేశ వ్యాపిత పోరాటంలో రైతాంగం భాగస్వాములు గావాలి.

రాజకీయ విభేదాలెన్నివున్నా రైతురంగంలో పనిచేసే ప్రజా సంఘాలు సమీకృతమై సమన్వయపూర్వకమయిన మహోద్యమాన్ని నిర్వహించవలసి వుంటుంది. మార్క్సిస్టుపార్టీ కిసాన్ సభతరఫున ఈ మహాసభకు హాజరై శ్రీ హరేకృష్ణకోనార్ యిచ్చిన సందేశంకూడా పై కర్తవ్య నిర్వహణకున్న అవకాశాలను సూచిస్తున్నది.

దశాబ్దాలుగా నిర్వహించిన మహోద్యమాలుగాక, 1970లో తీవ్ర సంచలనాన్ని కలిగించిన దేశవ్యాపిత భూ ఆక్రమణ ఉద్యమంతోపాటు అనేక పోరాటాలలో నిగ్గుదేలిన రైతుసంఘం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక శక్తులను తిప్పికొట్టి, ప్రతిఘాత శక్తులు కుయుక్తులను బహిర్గతం చేసి దేశాన్ని వామపక్షం వైపు మళ్ళించ గలదనడంలో సందేహం లేదు.

పాంచజన్యం, రామారావుల ఎన్నిక ధృవీకరణ

రాష్ట్ర హైకోర్టుచే

హైదరాబాద్, సెప్టెంబరు 24

తెలంగాణా పట్టభద్రుల నియోజకవర్గం నుండి శాసనమండలికి జరిగిన ఎన్నికలలో శ్రీ పాంచజన్యం (కాంగ్రెసు), శ్రీ వి. రామారావు (జనసంఘం) లు ఎన్నికను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జి. వెంకటరామశాస్త్రి నేడు ధృవీకరించారు.

వీరిద్దరి ఎన్నికను సవాలు చేస్తూ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మరియు శ్రీ పి. వి. రంగారావు దాఖలు చేసిన ఎలక్షన్ పిటిషన్లను న్యాయమూర్తి తిరస్కరించారు.

బెంగుళూరులో 3వేలమంది బ్యాంకు ఉద్యోగుల ప్రదర్శన

బెంగుళూరు, సెప్టెంబరు 24

బెంగుళూరు పట్టణంలోని వివిధ బ్యాంకులకు చెందిన సుమారు 3 వేల మంది బ్యాంకు సిబ్బంది నేడు ఊరేగింపు, బహిరంగసభ జరిపారు.

అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సంఘం ఆదేశం మేరకు అధిక ధరలకు వ్యతిరేకంగా యీ ప్రదర్శన ఏర్పాటు చెయ్యబడింది.

వివిధ బ్యాంకులు అనుసరిస్తున్న దాస్యకారకమైన రుణ విధానం, ధరల పెరుగుదలకు ఎలా సహకారం వరుతూందో బహిర్గతం చేసేందుకు ఊరేగింపు, బహిరంగసభ ఉద్దేశించ బడ్డాయని అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షులు శ్రీ సుందరేశన్ తెలిపారు.

విదేశ జీవితావసర వస్తువుల ధరలు పెరిగిపోవడానికి బ్యాంకులు రుణాలే ప్రధాన కారణమని, ప్రత్యేకించి జాతీయం చేయబడిన బ్యాంకులు ధరల పెరుగుదలను అదుపులో పెట్టే విధానాన్ని అనుసరించడానికి బదులు, దొంగ విక్రయదారులకు, దొంగ వర్తకులకు, సంఘ వ్యతిరేక శక్తులకు వత్తాసుగా రుణాలు యిస్తున్నాయని అయన తెలిపారు.

రుణాలు తీసుకుని చేసిన పెట్టుబడులు సంబంధించిన నమూనాలు సేకరించి వాటిని దిగా త్వరలోనే బ్యాంకు ఉద్యోగులకు బ్యాంకుల ద్వారా ఆదేశాలు యివ్వబడతాయనీ, బ్యాంకు ఉద్యోగులు తమకు తాముగానే దొంగనిలవలను వెలికితీసే ఉద్యమాన్ని చేపడతారని అయన అన్నారు.

తమిళనాడు కార్యదర్శి ప్రకటన

"కొంగ నిలవదారులను, అధిక లాభాపేక్షపరులను, అత్యధికధర వరుసులను నిలవచేసి, అమ్మే ప్రైవేటు సంస్థలకు అన్ని రకాల రుణాలను ఆపివెయ్యవలసిందిగా రిమాండుచేస్తూ, విధాన రీత్యానాటు ప్రవేశపెట్టవలసిందిగా జాతీయం చేయబడిన బ్యాంకుల డైరెక్టర్ల బోర్డులోని బ్యాంకు ఉద్యోగులసంఘ ప్రతినిధులకు, అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సంఘం ఆదేశం యిచ్చినట్లు తమిళనాడు బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సంపత్ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

ప్రైవేటు వ్యాపారస్తులను, పరిశ్రమలకు యిప్పటి వరకు యిచ్చిన రుణాలను వెంటనే తిరిగి తీసుకోవలసిందిగా, బ్యాంక్ మేనేజ్‌మెంటును రిమాండు చేయవలసిందిగా కూడా ఉద్యోగుల ప్రతినిధులకు ఆదేశం యిచ్చినట్లు తెలియజేశారు.

కలకత్తా రేవు కార్మికుల సమ్మె నిషేధం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24

కలకత్తా రేవు కార్మికుల రిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు అప్పగించడానికై వివేదిస్తూ, 12 రోజులనుండి కార్మికులు చేస్తున్న సమ్మెను నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీచేసింది.

రేవు కార్మికులు 12.5 శాతం బోనస్ రిమాండు చేస్తున్నారు. కేవలం 8.33 శాతం కన్నా మించి బోనస్ యివ్వలేమని యజమాన్యం అప్పగించిన అప్పగింపు నివేదించబడిందని అధికార వర్గాలు పెర్కొన్నాయి.

1947 పారిశ్రామిక వివాదాల చట్టం క్రింద సమ్మెను కొనసాగించడాన్ని ప్రభుత్వం నిషేధించినట్లు ఆ వర్గాలు తెలిపాయి.

ఎం. వి. భద్రం నిరసన

విశాఖపట్నం, సెప్టెంబరు 24

కలకత్తా డాక్ లేబర్‌బోర్డు 400 మంది కార్మికులను సస్పెండ్ చేయడాన్ని విశాఖ పోర్టు డాక్ కార్మికుల సమ్మె ప్రధాన కార్యదర్శి శ్రీ యం. వి. భద్రం నేడొక ప్రకటనలో నిరసించారు.

ఆ ప్రకటనలో యింకా యిలా అన్నారు: డాక్ శ్రమికుబోర్డుతర్కంలు కార్మికమంత్రిత్వశాఖ అంతంతకుండా మౌనం వహించడం దురదృష్టకరం అన్నారు.

దేశవ్యాపితంగాబోర్డుఅండర్ డాక్‌కార్మికులు కలకత్తా డాక్‌కార్మికులపోరాటానికి తోడ్పాటు యివ్వాలని, వెంటనే కేంద్ర కార్మికమంత్రి ఈ విషయంలో జోక్యం కల్పించుకొని బోనస్ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ రీఫైనాన్స్ కార్పొరేషన్ నిర్ణయం

బొంబాయి, సెప్టెంబరు 25

వ్యవసాయ కార్మికులకు, చిన్నతరహా రైతులకు ఏ మేరకు రుణాలిస్తే, ఆ మేరకు సహకార బ్యాంకులకు రుణాలిచ్చే విధానాన్ని మరో రెండు సంవత్సరాలపాటు కొనసాగించాలని వ్యవసాయ రీఫైనాన్స్ కార్పొరేషన్ నిర్ణయించిందని కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ ఆర్. కె. హజారీ నేడిక్కడ తెలియచేశారు.

కార్పొరేషన్ 10 వ వార్షిక జనరల్‌బాడీ సమావేశంలో ప్రసంగిస్తూ అయన పై విధముగాఅన్నారు.

ఈ పెట్టుబడులను పార్శ్వమైన మేరకు అవలంభించుకొని వ్యవసాయ ఉత్పత్తులను పెంపు చేయటంద్వారా, మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించటంద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు తమను ఏర్పాటు చేయగలవన్న ఆశాభావాన్ని అయన వెలిబుచ్చారు.

అకరువు అభివృద్ధి, సముద్రపుకోత నివారణ, కూసార పరిరక్షణవంటి రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే పథకాలకు కూడా కార్పొరేషన్ ఆర్థిక సహాయం అందజేయగలదని హామీ ఇచ్చారు.

సమ్మెకు నిరసన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24

సమ్మెకు పిలుపునిచ్చిన కార్మికులు ఆ పనిని తిరిగి ప్రారంభించి, ప్రభుత్వ సంస్థలకు సహకరించాలని కోరుతూ కార్మిక మంత్రి శ్రీ కె. సి. పంత్ నేడిక్కడ ఒక ప్రకటన విడుదల చేశారు.

సమ్మెకు పిలుపిచ్చిన కార్మిక సంఘాలు ఆ పిలుపును వెనక్కి తీసుకోవలసిందిగా కోరుతూ ఆ సంఘాలకు తాను లేఖలు వ్రాసినట్లు శ్రీ పంత్ తెలిపారు.

సమ్మెకు పిలుపిచ్చిన సంఘాలు ఆ పిలుపును వెనక్కి తీసుకోవడం ద్వారా ప్రభుత్వ సంస్థలకు సహకరించాలని కోరుతూ తాను వ్రాసిన లేఖలకు సమాధానం రాలేదని

ఆదివారం (23-9-73) నాడు నిమ్మగడ్డలో ఆవిష్కరింపబడిన అమరజీవి మాలెంపాటి బాలభాస్కరరావు స్మారక స్థూపం: స్మారకసభలో ప్రసంగిస్తూన్న రాష్ట్రకమ్యూనిస్టునాయకులు శ్రీ వంశా సత్యనారాయణ; హాజరైన ప్రజలు.

సుసంఘటిత రైతు ఉద్యమ నిర్మాణం

భటిండా మహాసభ చర్చలు

తేజాసింగ్ స్వతంత్రనగర్ (భటిండా) సెప్టెంబరు 25

వ్యవసాయానికి సంబంధించిన పేద రైతాంగం, వ్యవసాయ కార్మికులు తదితరుల డిమాండ్ల సాధనకై రైతాంగ ఉద్యమాన్ని సాగించడంతోబాటు, పొగాకు, వ్రత్తి, జనపనార తదితర సంబంధిత పండించే వారితో వేర్వేరు సంఘాలను నిర్మించాలని అఖిలభారత రైతు మహాసభ నిర్ణయించింది.

ప్రధాన కార్యదర్శి శ్రీ జెడ్.ఎ. అహ్మద్ ప్రవేశపెట్టిన నివేదికపై రెండురోజులపాటు చర్చ అనంతరంనివేదిక ఆమోదించారు. చర్చ ఈ నెల 21న ముగిసింది

చర్చల్లో దేశంలో వివిధ రాష్ట్రాలనుండి వచ్చిన 26 మంది నాయకులు పాల్గొన్నారు.

భారత వ్యవసాయిక ఆర్థిక వ్యవస్థలో కొత్త పరిణామాల్ని గురించి నివేదికలో పేర్కొన్న అంశాలను చర్చలో పాల్గొన్న వారంతా ఆమోదించారు.

శ్రీయుతులు శేషనాయక్‌డూ, బోగేంద్ర యూ (బీహార్), అనంతమనిరెడ్డి (పశ్చిమ బెంగాల్), వరకుమార్ (హిమాచల్ ప్రదేశ్), నరేపాల్‌సింగ్(హర్యానా), హెచ్. ఎస్.హాండా (రాజస్థాన్), వై.వి. కృష్ణారావు (ఆంధ్ర ప్రదేశ్), బిజన్ మహాపాత్ర (ఒరిస్సా)లు ప్రసంగిస్తూ తమ అభిప్రాయాలు తెలిపారు.

వివిధ రాష్ట్రాలలో వివిధ ప్రాంతాలలో ఉన్న సమస్యలు అక్కడి నిర్దిష్టపరిస్థితులనుబట్టి వేర్వేరుగా ఉన్నాయని చర్చలో పాల్గొన్న వారు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ ప్రధాన కార్యదర్శి వి.హెచ్. రాజేశ్వరరావు ప్రసంగిస్తూ, వ్యవసాయ రంగంలో పెట్టుబడిదారీ విధానం పెరుగుతున్నదని, గ్రామీణ వ్యవసాయంలో ఫ్యూడల్, అర్ధ ఫ్యూడల్ దోపిడీ విధానాలు యింకా కొనసాగుతున్నాయని చెప్పారు.

సంఘాలకు చెందిన శ్రీ మంజీర్‌సింగ్ జోషీ దేశ వ్యాపితంగా రైతు సమస్యలపై ఉద్యమాన్ని చేపట్టాలని కోరారు.

రెండవరోజు చర్చలో ఇంకా శ్రీయుతులు వట్టం పాండేలందుదొరి (మహారాష్ట్ర), ముతర్కుర్ (మధ్యప్రదేశ్) గులాంరసూల్ (జమ్ము కాశ్మీర్) లు పాల్గొన్నారు.

రైతు మహాసభకు వీత్నాం వీరప్రజల బహుమతులు

తేజాసింగ్ స్వతంత్రనగర్, భటిండా, సెప్టెంబరు 25

ఇక్కడ జరుగుతున్న అఖిల భారత రైతు మహాసభలో ప్రతినిధులందరికీ ఉత్తర వియత్నాం వీర ప్రజాపోరాటం నుండి వీరోచిత బహుమతులు అందాయి

వియత్నాం గడ్డపైన కూల్చివేయబడిన అమెరికన్ విమానం ముక్కలతో తయారు చేయబడ్డ బ్యాడ్జీలను ప్రసంగ వ్యవసాయ కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి పెర్రీ కుడ్‌మన్ మహాసభ ప్రతినిధులకుఅందజేశారు.

వియత్నాం గడ్డమీద కూల్చివేయబడిన 2500 వ అమెరికన్ విమానం ముక్కలతో ఈ బ్యాడ్జీలు తయారు చేయబడ్డాయి.

"ఈబ్యాడ్జీలు సామ్రాజ్యవాదంపై పోరాడుతున్న ప్రజల అత్మవిశ్వాసానికీ, ధృఢచిత్తానికి సంకేతం" అని పెర్రీ కుడ్‌మన్ ఉద్ఘాటించారు.

సోవియట్ - భారత్ మైత్రికి మరిన్ని నూతన అవకాశాలు

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్ వెల్లడి

మాస్కో, సెప్టెంబరు 24.

భారత-సోవియట్ లమధ్య మరింత దృఢమయిన మైత్రికి నూతన అవకాశాలు ఏర్పడ నున్నాయని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియొనిడ్ బ్రెజ్నెవ్ నేడు చెప్పారు.

రెండుదేశాల ప్రజల ప్రయోజనాలకు, ప్రపంచశాంతికి యీ అవకాశాలు దోహదం చేస్తాయని ఆయన అన్నారు.

తాష్కెంట్‌లో జరిగిన సభలో ప్రసంగించిన బ్రెజ్నెవ్ యీ మారిన అవకాశాలేమిటో వివరించలేదు, యీ శీతాకాలంలో భారతదేశంలో బ్రెజ్నెవ్ తరపునున్న వర్ష్యన అందులో ఒకటని పరిశీలకులు భావిస్తున్నారు.

బ్రెజ్నెవ్ తమ ప్రసంగంలో భారతదేశం పేరును ప్రస్తావించడంతోనే సభ నుండి హర్షధ్వానాలు మొదలయ్యాయి.

"ఆసియా భవితవ్యాన్ని నిర్ణయించటంలో భారత్‌కు ప్రముఖస్థానం వుందనటంలో ఎటువంటిసందేహంలేదు. ఆదేశంతో మనకు శాంతి, మైత్రి, సహకార ఒప్పందం వున్నది".

"దీర్ఘకాల స్నేహ సంబంధాలకు అది దృఢమయిన పునాదిగా పరిగణిస్తున్నాం. ప్రపంచ రాజకీయాలలో భారత్ విలువయిన సేవచేస్తింది. ఈ రంగంలో దానిపాత్ర మరింత పెరుగుతుందని విశ్వసిస్తున్నాం.

సోవియట్-భారత మైత్రి రోజు రోజుకు దృఢతరమవుతున్నది. భవిష్యత్తులో రెండు దేశాల ప్రజలకు ప్రయోజన కారిగా కొత్త తర్వర్యతీసుకోబడతాయనటంలో ఎటువంటి అనుమానంలేదు

ఈనడలో మైత్రిపత్రకర్తలిద్దరూ సోవియట్ రివల్యూషన్ స్క్వేర్‌కు బ్రెజ్నెవ్‌సహకరించారు.

బ్రెజ్నెవ్ తమ వందనమునాల ప్రసంగంలో అంతర్జాతీయ సమస్యలను ప్రస్తావించారు. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు సోవియట్ సహాయం ఎల్లవుడు వుంటుందని పునరుద్ఘాటించారు. బ్రెజ్నెవ్ ప్రసంగంచేయటాన్ని అక్కడి వేలమంది సోవియట్ ప్రజలు టెలివిజన్‌లో చూశారు.

చైనాతో నిర్మాణ్ణ పంచికై సోవియట్ యూనియన్ గత జూన్‌లో చేసిన ప్రతిపాదనకు చైనా నుండి యింతవరకు సమాధానం అందలేదని బ్రెజ్నెవ్ తెలియచేశారు.

బ్రెజ్నెవ్ యింకా యిలా అన్నారు.

శాంతియుత సహజీవనమే తమ విధానమని చైనా నాయకత్వం ప్రకటిస్తుంది.

సోవియట్ ప్రతిపాదనను తిరస్కరిస్తూనే వున్నది. పైగా చైనాకు సోవియట్ వ్యతిరేకం వున్నదని ప్రచారమంతటా ఒకటే ప్రచారం చేస్తున్నది.

సోవియట్ చేసిన నిర్మాణ్ణ పంచికి ప్రతి పాదనలో నిర్దిష్టంగా అన్ని అంశాలను పేర్కొనటం జరిగింది. సోవియట్, చైనాలు అన్ని రకాల అయుధాలను తగ్గించుకోవాలని, ఎటువంటి అయుధాలతో బెదిరింపుకోరాదని సోవియట్ సూచించింది.

పౌరుల మార్పిడి కొనసాగింపు

ఢాకా, సెప్టెంబరు 24

పాకిస్తాన్, బెంగాలీ పౌరుల మార్పిడి నేడు ఆంపరోఆ కూడ కొనసాగింది.

ఐక్యరాజ్యసమితి విమానంలో 130 మంది బెంగాలీలు కరాచీనుండి ఢాకా చేరుకున్నారు. అదేవిమానంలో అంతే సంఖ్యలో పాకిస్తానీయులు కరాచీ బయలుదేరి వెళ్ళారు. ఈరోజు రాత్రి మరో విమానంలో పౌరుల మార్పిడి జరుగుతుంది.

ఆదురోజుల మార్పిడి కాలంలో 3 వేల మంది బెంగాలీలు, పాకిస్తానీలు స్వదేశాలకు చేరుకున్నారు.

కొద్దికాలం తర్వాత పౌరుల మార్పిడి కార్యక్రమాన్ని త్వరితంచేయటం జరుగుతుందని బంగ్లాదేశ్ ప్రతినిధి చెప్పారు. సోవియట్ యూనియన్ చేస్తామని చెప్పిన సహాయంతో మూడు, నాలుగు నెలలలో పౌరుల మార్పిడి కార్యక్రమాన్ని పూర్తిచేయగలమని ప్రతినిధి చెప్పారు.

కొల్లి నాగేశ్వరరావు ప్రభృతుల సంతాపం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24

శ్రీ బాలభాస్కరరావు మృతికి సంతాపాన్ని తెలియచేస్తూ శ్రీ కొల్లి నాగేశ్వరరావు తదితరులు కృష్ణాజిల్లా కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ జి. ఎస్. ఆర్. ఆంజనేయశాస్త్రికి ఒక టెలిగ్రాం పంపించారు.

ఆ సంతాప ప్రకటనలో ఇలా వుంది:

ఈరోజు న్యూఏజ్ పత్రికలో శ్రీ బాలభాస్కరరావు హఠాన్మరణవార్తవిని దిగ్భ్రాంతికి చెందాము. ఆయన మృతివలన కృష్ణాజిల్లాకోల్పోరినిలోటు ఏర్పడింది. గత 20 సంవత్సరాలుగా పీడిత ప్రజల కొరకు రాష్ట్ర సమైక్యతకు కాపాడటానికి జిల్లా కార్యదర్శిగా సాగించిన కార్యకలాపాలు అందరికీ ఉత్తేజ పరిచాయి.

ఆయన ఆశయ సాధనకై కొరకు దృఢదీక్షతో కృషిచేస్తామని ప్రతిజ్ఞ భూనుతున్నాం.

భాస్కరరావు కుటుంబానికి మా సానుభూతిని తెలియచేయండి.

గ్రామీణ పేదల ఉపాధికై వెయ్యి కోట్లు కేటాయింపు

కేంద్రమంత్రి ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 25

ఐదవ ప్రణాళికలో వివిధ పథకాల క్రింద గ్రామీణ పేదలకు ఎక్కువగా ఉపాధి కల్పించేందుకై సుమారు రు. 1000 కోట్లు ఖర్చుపెట్టబడుతుందని కేంద్ర వ్యవసాయ శాఖస్టేట్‌మంత్రి శ్రీ సేరసింగ్ నేడిక్కడ చెప్పారు.

వివిధ ప్రత్యేక పథకాలవల్ల చిన్న,మధ్య తరగతి రైతాంగానికి, వ్యవసాయ కార్మికులకు ప్రయోజనం కలుగుతుందని ఆయన అన్నారు.

చిన్న, మధ్య తరగతులు అభివృద్ధి కార్యక్రమాల నాలుగవ ప్రణాళికా కాలంలో ప్రారంభించబడ్డాయి. ఈ పథకాలను ఐదవ ప్రణాళికకు కూడా విస్తృత పరచి, అదనపు నిధులు కేటాయించబడతాయి. ప్రస్తుతం దేశం మొత్తం పైన 81 చిన్న జిల్లాలలో 81 చిన్న, మధ్యతరహా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఐదవప్రణాళికలో ఈ కార్యక్రమాలు 106 జిల్లాలకు విస్తృతం చేయబడతాయి అని చెప్పారు.

విజయవాడ బ్యాంకుఉద్యోగుల నిరసన ప్రదర్శన

విజయవాడ, సెప్టెంబరు 24

దరలు పెరుగుదలకు, బ్యాంకుల రుణ విధానానికి నిరసనగా బ్యాంకు ఉద్యోగులు నేడిక్కడ ప్రదర్శన జరిపారు.

పల్లెపార్టర్లకు, బ్లాక్ మార్కెట్‌దార్లకు ఋణాలు యిస్తున్నందువల్లనే దరలు పెరుగుతున్నాయనీ, బ్యాంకులు యీ రుణ విధానానికి స్వస్తి చెప్పాలని డిమాండ్‌చేస్తూ ప్రదర్శన జరిపారు.

పాతబస్తీలోని ఆంధ్ర బ్యాంకు ప్రధాన కార్యాలయం నుండి ప్రారంభమైన ప్రదర్శన ఏబీయారోడ్డు గాంధీనగర్‌ల గుండా యస్.బి.ఐ హోటలు చేరుకున్నది. నిరాహారదీక్ష చేస్తున్న ఆంధ్రప్రభ ఉద్యోగుల శిబిరం వద్దకు ప్రదర్శన రాగానే బ్యాంకు ఉద్యోగుల నాయకుడు శ్రీ కృష్ణమూర్తి నిరాహారదీక్ష చేస్తున్న వారిని పరామర్శించారు. తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

ఆహారధాన్యాల దోపిడీవ్యాపారం జాతీయం చేయాలని, ఆహారధాన్యాలను సక్రమంగా పంపిణీ చేయాలని నినాదాలు యిచ్చారు.

ఆర్ ఇండియా బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ పిలుపుపై విజయవాడ బ్యాంక్ ఎంప్లాయీస్ కో ఆర్డినేషన్ కమిటీ యీ ప్రదర్శనను నిర్వహించింది.

విజయవాడలోని వివిధ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు నేటి ప్రదర్శనలో పాల్గొన్నారు. (వి. వి.)

ఆంధ్రప్రభ, ఎక్స్‌ప్రెస్ ఉద్యోగుల నిరసన

రెండవదశంచే ప్రారంభం

విజయవాడ, సెప్టెంబరు 24

ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఉద్యోగుల రిలే నిరాహారదీక్షను నేటి సాయంత్రం రెండవదశం ప్రారంభించింది.

శ్రీయుతులు శ్రీనివాసఅయ్యర్, వి.ఎ.పి. ఎస్.శర్మ, చంద్రశేఖర్, యస్.యస్.శేఖర్, యస్. యస్. శర్మ, సోమయాజులు, సిహెచ్. రామచంద్రరావు, నిర్వాణ. నేటి రిలే నిరాహారదీక్షలో పాల్గొంటున్నారు.

మొదటిదశం నేటి సాయంత్రం నిరాహారదీక్ష విరమించింది.

మొదటిదశం నిరాహారదీక్ష విరమణ సందర్భంగా విజయవాడ బ్యాంకు ఉద్యోగుల నాయకుడు శ్రీ కృష్ణమూర్తి, కృష్ణాజిల్లా పర్చింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు శ్రీ రామచారి, న్యూస్ పేపర్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీ పూర్ణ చంద్రరావులు ప్రసంగించారు.

పలువురి సంఘీభావం

పార్లమెంటు సభ్యులు శ్రీ కొత్తగడ్డ శ్రీనివాసరావు, రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ దాసరి నాగభూషణరావు, కానన సభ్యుడు శ్రీ వంశా సత్యనారాయణ, పట్టణ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ వెల్లంకి సుబ్బారావులు నిన్న నిరాహారదీక్ష వారులను పరామర్శించి, తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

మాజీమంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీదదేల వాడ వెంకట్రావు, (వెనకబడిన కులాల పోరుకుడు) శ్రీదరణికోటబాబులింగేశ్వరరావు, శ్రీ త్రివుర్నేని వెంకటేశ్వరరావు, రతయాత్రి శ్రీమతి లతలు నేడు నిరాహారదీక్ష చేస్తున్న వారిని పరామర్శించి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. (వి.వి)

తణుకు తాలూకా యువజన కార్యకర్తల సమావేశం

తణుకు, సెప్టెంబరు 24

దరలు పెరుగుదలకు, వ్యతిరేకంగా, సక్రమ ఆహార పంపిణీ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అన్నిప్రభుత్వ ఆఫీసుల్ని వెస్తేంబరు 27 న ఘెరావ్ చేసే కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులంతా పాల్గొనాలని ఐటీవల పెనుగొండ గ్రామ యువజన సమాజ అధ్యక్షులు శ్రీ బండారు వీరహోదలం అధ్యక్షతన తణుకులో జరిగిన తాలూకా యువజన కార్యకర్తల సమావేశంలో ప్రదేశ్ యువజన సమాజ నిర్ణయాలను వివరిస్తూ శ్రీ డి. వి. వి. ఎస్. వర్మ విజ్ఞప్తి చేశారు.

సమావేశం ప్రారంభంలో శ్రీ దారా భాస్కరరావు దారుణ హత్యను ఖండిస్తూ, కాశ్మీరం లేకుండా వెంటనే సమగ్ర విచారణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియచేసింది.

తాలూకాలో యువజన సమాజ సమావేశం సఫలమయింది.

బూరాడ మృతికి చంద్రరాజేశ్వరరావు సంతాపం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24

"శ్రీ బూరాడ కోటారామయ్య మృతి వార్త విని దిగ్భ్రాంతి చెందాను. ఆయన కుటుంబానికి నా సంతాపాన్ని తెలియచేస్తున్నాను" అని ఒక ప్రకటనలో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు తెలియచేశారు.

ఆ ప్రకటనలో యింకా యిలా తెలిపారు.

నేను భటిండాలో వుండగా శ్రీ బూరాడ మృతివార్త తెలిసింది. గ్రామీణవర్గం పోరాటాల్లో ఆయన త్యాగశీలత అపూర్వమైంది. ఆయన అకాల మరణంవల్ల కార్మికోద్యమానికి, కమ్యూనిస్టుపార్టీకి తీరని లోటు ఏర్పడింది. అని ఆ ప్రకటనలో తెలిపారు.

గుడివాడలో

గుడివాడ, సెప్టెంబరు 24

అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సంఘం ఆదేశానుసారం, స్థానిక బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం ఆధ్వర్యాన నేడు పట్టణంలో అధికధరలకు నిరసనగా ప్రదర్శన జరిగింది.

ప్రదర్శనకు శ్రీయుతులు ఎల్. వి. చంద్రరావు, ఎస్. రామమోహనరావు ప్రభృతులు నాయకత్వం వహించారు.

ఏలూరు,నిడదవోలులలో శాంతి సంఘ సదస్సులు

ఏలూరు, సెప్టెంబరు 24

మానవాళి అభ్యుదయానికి, దేశాల ఆర్థిక సాంస్కృతిక అభివృద్ధికి శాంతియుత పరిస్థితులు అత్యవసరమని, సామ్రాజ్యవాదం తన దోపిడీ విధానంవల్ల అనేక దేశాల్లో ప్రాంతాల్లో ఉద్రిక్తత సృష్టించి, ప్రపంచాన్ని నడగొట్టే మానవ కల్యాణానికి ఒక మహమ్మారిగా తయారైనదని అఖిలభారత శాంతి-సంఘీభావ సంఘ కార్యదర్శి శ్రీమతి పెరిన్ రమేశ్‌చంద్ర విన్నఇక్కడఅన్నారు.

నిన్న సాయంత్రం స్థానిక కో - ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు జూబిలీ హాల్లో జరిగిన పట్టణ శాంతి-సంఘీభావ ఉద్యమశిలాపుంజ సదస్సులో ఆమె ప్రసంగించారు. ఈ సదస్సులో అన్ని వృత్తుల వారు, వర్గాల వారు, వయస్సులవారు మహిళలూ, పాల్గొన్నారు. డా॥ సరాత్పరరావు అధ్యక్షత వహించారు.

సభా ప్రారంభంలో ప్రముఖ కళాకారులు, రచయితలు, ప్రజా నాయకులైన పికాసో, జహీర్, మక్దుం, డాక్టర్ అలెండీల మృతికి సంతాపం తెలుపుతూ శ్రీ ఎ. సత్యేశ్వరరావు తీర్మానం ప్రవేశపెట్టారు. సదస్సులు రెండు నిమిషాలు నిశ్శబ్దంగా నిలబడి తమ శ్రద్ధాంజలిని ప్రదర్శించారు

శ్రీమతి పెరిన్ తమ ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ అమెరికా, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ప్రపంచంలో అనేకచోట్ల యుద్ధోన్మాదాన్ని రెచ్చగొట్టినప్పటికీ, ఉద్రిక్తత సృష్టించినా, దోపిడిగిట్టిన కొనసాగింపులపెట్టినా ఆయా దేశప్రజలు కొంతవరకునా స్థవాన్నిగ్రహించి శాంతి శక్తులను బలపరుస్తూ పరస్పర సంభాషణల మూలకంగా, రాజకీయ, ఆర్థిక సాంస్కృతిక ఒడంబడికలద్వారా ఉద్రిక్తతను తగ్గించి విభిన్న వ్యవస్థలను ఆంకితమై యున్నప్పటికి సహజీవనం చేస్తున్నారని అన్నారు,

సోషలిస్టు శక్తులు, సోవియట్ యూనియన్ మొదట్ల మొదట నుండీ శాంతి-సమతాభావాలకు అంకితమై వున్నారని, మానవాళి శ్వేచ్ఛతు, సుఖప్రదమైన జీవితానికి, పురోగమనానికి శాంతి అవసరమని గ్రహించడంతోపాటు ఏ ప్రాంతంలో శాంతికి భంగం కలుగినా వుందని గ్రహించినా తమ వంతు కర్తవ్యాన్ని వెనువెంటనే నిర్వహించి అయా దేశాలకు తోడ్పడటాన్ని ఆమె వివరించారు.

మాస్కోలో జరుగనున్న ప్రపంచ శాంతి మహాసభ బహు దినాల ప్రాతిపదికపై జరుగుతూ వుందని విభిన్న పార్టీలు, సంస్థలు, వ్యవస్థలు, కార్మిక సంఘాలు, మతసంస్థలు, వ్యాపార సంస్థలు, శాంతియుత జీవన పద్ధతికి అంకితమైన వారంతా హాజరై విశ్వశాంతి సుస్థిరతకు తోడ్పడనున్నారని, మాస్కో అందుకు అనువైన నగరమని, మానవాళికి ఈ మహాసభ కొత్త వెలుగును చూపుతూందన్నారు.

రాఘవయ్య ప్రసంగం

శాంతి - సంఘీభావ సంఘ ప్రదేశ్ కార్యదర్శి శ్రీ వి. వి. రాఘవయ్య మాట్లాడుతూ ప్రపంచంలో సామ్రాజ్యవాద శక్తులు ఎ పిరంగా బలహీనపడుతున్నవో వివరించారు. ఆసియా ఖండంలోనూ, భారత దేశంలోనూ శాంతి వర్ధిల్లాలని, అనాదే ఆర్థిక పురోగమనం జరుగునని,స్వాతంత్ర్యం సంపాదించి పాతిక ఏళ్ళగడచినా ప్రజల ప్రతుకు బాగుపడలేదని, శాంతి-సహజీవన విధానాలను అమలులోనే మన అభివృద్ధి ముడిపడి వున్నదని ఆయనన్నారు.

చిలీ ప్రజా ప్రభుత్వాన్ని పడగొట్టిన విద్రోహ ముఠా తర్కములను,వాళ్ళను ప్రోత్సహించిన శక్తులను ఈ సదస్సు ఖండించింది.

శ్రీ నూతులపాటి శ్రీహరిరావు అధ్యక్షులుగా, శ్రీయుతులు డా॥ రంధా సుబ్బారావు, లింగమల్లు శ్రీరామ ప్రసాద్‌లు ఉపాధ్యక్షులుగా, శ్రీయుతులు ఎ. సత్యేశ్వరరావు, కె. నరశింహారావులు కార్యదర్శులుగా, శ్రీ రమేష్‌కృష్ణ, కోశాధికారిగా ఎన్నికైనారు. వీరుగాక ఇంకా 31 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికైరి. శ్రీ ఏ. హెచ్. పి. సత్యులుగా ఎన్నికైరి.

సోవియట్ యూనియన్ మొదట్ల మొదట నుండీ శాంతి-సమతాభావాలకు అంకితమై వున్నారని, మానవాళి శ్వేచ్ఛతు, సుఖప్రదమైన జీవితానికి, పురోగమనానికి శాంతి అవసరమని గ్రహించడంతోపాటు ఏ ప్రాంతంలో శాంతికి భంగం కలుగినా వుందని గ్రహించినా తమ వంతు కర్తవ్యాన్ని వెనువెంటనే నిర్వహించి అయా దేశాలకు తోడ్పడటాన్ని ఆమె వివరించారు.

మాస్కోలో జరుగనున్న ప్రపంచ శాంతి మహాసభ బహు దినాల ప్రాతిపదికపై జరుగుతూ వుందని విభిన్న పార్టీలు, సంస్థలు, వ్యవస్థలు, కార్మిక సంఘాలు, మతసంస్థలు, వ్యాపార సంస్థలు, శాంతియుత జీవన పద్ధతికి అంకితమైన వారంతా హాజరై విశ్వశాంతి సుస్థిరతకు తోడ్పడనున్నారని, మాస్కో అందుకు అనువైన నగరమని, మానవాళికి ఈ మహాసభ కొత్త వెలుగును చూపుతూందన్నారు.

నిడదవోలులో

నిడదవోలు పట్టణ శాంతి సంఘీభావ సదస్సు ఈరోజు 28 వ తేదీ డాక్టర్ బి. వి. యల్.యస్. రాజు అధ్యక్షతన జరిగింది.

సదస్సుకు పట్టణంలోని వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు, తరగాల లెక్చరర్లు, అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.

సదస్సు జరిగిన అవసరతను శ్రీ కర్తిశేషులు సర్జాట్ జహీర్ పేరు పెట్టారు. బంగరాజు పహాని పేరుతో ఒక గేటు నిర్మించారు.

పరికులకు శ్రీ టి. వి. రత్నం స్వాగతం చెప్పారు. సభ వద్దే గాన్ని డాక్టర్ రాజు వివరించారు.

సభలో అఖిలభారత శాంతిసంఘ కార్యదర్శి శ్రీమతి పెరిన్ రమేశ్‌చంద్ర, రాష్ట్ర శాంతిసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వి. రాఘవయ్య, పర్వేశ్వరరావు కార్యకర్త శ్రీ వత్తి శేషయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ చెన్నావురావు భాస్కరరావు ప్రసంగించారు.

వియత్నాం ప్రజల వైద్య సహాయానికి విరాళాలు

సభలో వియత్నాం ప్రజల వైద్య సహాయానికి విజ్ఞప్తి చేయగా రు. 777 విరాళాలు వచ్చాయి. ఈ మొత్తాన్ని శ్రీమతి పెరిన్ రమేశ్‌చంద్రకు అందజేశారు.

శ్రీ వి. వి. యల్, యస్. రాజు అధ్యక్షులుగా, శ్రీ కె. కామేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా, పట్టణ శాంతి సంఘీభావ కమిటీని ఎన్నుకున్నారు.

సభా ప్రారంభంలో అలెండి, సర్జాట్ జహీర్, మక్దుమ్ మృతికి సంతాపం ప్రకటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

సోమయాజుల వందన సమర్పణతో సదస్సు ముగిసింది.

నిడదవోలులో

నిడదవోలు పట్టణ శాంతి సంఘీభావ సదస్సు ఈరోజు 28 వ తేదీ డాక్టర్ బి. వి. యల్.యస్. రాజు అధ్యక్షతన జరిగింది.

సదస్సుకు పట్టణంలోని వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు, తరగాల లెక్చరర్లు, అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.

సదస్సు జరిగిన అవసరతను శ్రీ కర్తిశేషులు సర్జాట్ జహీర్ పేరు పెట్టారు. బంగరాజు పహాని పేరుతో ఒక గేటు నిర్మించారు.

పరికులకు శ్రీ టి. వి. రత్నం స్వాగతం చెప్పారు. సభ వద్దే గాన్ని డాక్టర్ రాజు వివరించారు.

సభలో అఖిలభారత శాంతిసంఘ కార్యదర్శి శ్రీమతి పెరిన్ రమేశ్‌చంద్ర, రాష్ట్ర శాంతిసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వి. రాఘవయ్య, పర్వేశ్వరరావు కార్యకర్త శ్రీ వత్తి శేషయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ చెన్నావురావు భాస్కరరావు ప్రసంగించారు.

విశాఖ కోరమండల్ ఉద్యోగుల సమ్మె విరమణ

హైదరాబాద్, సెప్టెంబరు 24

రాష్ట్ర ప్రభుత్వం, లేబర్ కమిషనరు సంధానతో మేరకుపరిశీలనట్నంలోని కోరమండల్ ఫెర్టిలైజర్స్ ఉద్యోగులు గత 34 రోజులుగా జరుపుతున్న సమ్మెను విరమించారు. 20 శాతం బోనస్ చెల్లింపు తదితర డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 20 వ తేదీ 1500 మంది సమ్మె చేస్తున్నారు.

శ్రీ జి. సి. వెంకన్న హర్షం

సభ్యుత్రయ పథకంవల్ల రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ జి. సి. వెంకన్న హర్షాన్ని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు నిరాపేశంగా పరిశీలించినట్లయితే, ఇది అత్యుత్తమ పరిష్కార మార్గమని నేడొక ప్రకటనలో ఆయన తెలియజేశారు.

ఉభయ ప్రాంతాల ప్రయోజనాలను, దేశప్రయోజనాలను, దృష్టిలో పుంచుకొని పథకాన్ని రూపొందించిన ప్రధాన మంత్రికి, కేంద్రనాయకులకుఅభినందలు తెలియజేశారు.

తెలంగాణా ఎన్. జి. ఓ ల నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24

1974 వ సంవత్సరంలో రిక్లా పెంచవలసిందే కేంద్ర పభుత్వ కార్యాలయాలకు 10 శాతం దినాలు జరిపాను నేడు ప్రభుత్వం ప్రకటించింది.

జనవరి 5 బక్రీద్, జనవరి 28 వసంత పంచమి కే, ఫిబ్రవరి 3 మొహరం, ఏప్రిల్ 12 గుడ్ ఫ్రైడే, మే 6 బుద్ధ పూర్ణిమ, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం, అక్టోబరు 2 గాంధీ జయంతి. నవంబరు29 గురునానక్ జయంతి, డిసెంబరు 25 క్రిస్మస్.

తెలంగాణా ఎన్. జి. ఓ ల నిర్ణయం

సభ్యుత్రయ పథకానికి వ్యతిరేకంగా, రాష్ట్రాన్ని విభజించాలని డిమాండ్‌చేస్తూ, సెప్టెంబరు 28 న "విరసనదినాన్ని" పాటించ వలసిందిగా తెలంగాణా యన్. జి. ఓ ల సంఘం సభ్యులకు విజ్ఞప్తి చేసింది.

యన్.జి.ఓల సంఘం కార్యవర్గం అత్యవసర సమావేశంలో నిన్న పై మేరకు నిర్ణయం తీసుకోనడం జరిగిందని సంఘం అధ్యక్షులు శ్రీ కె. రామకృష్ణారెడ్డి విలేకరులకు తెలిపారు.

27న 'ఘెరావో'కు సన్నాహాలు

విజయవాడ, సెప్టెంబరు 25

అదికరదరం వ్యతిరేకోద్యమంలో భాగంగా ఈనెల 27 వ తేదీన జరుగనున్న 'ఘెరావో' కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకై రాష్ట్ర వ్యాపితంగా కమ్యూనిస్టుపార్టీ, వివిధ ప్రజాసంఘాలు కార్యక్రమం రూపొందించుకున్నట్లు వార్తలందాయి.

ప్రకాశంజిల్లా వ్యవసాయ కార్మికసంఘ నిర్ణయం

ఈ నెల 27న ప్రభుత్వ కార్యాలయాల ఎదుట 'ఘెరావో' జరపాలని ప్రకాశంజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ సమావేశం నిర్ణయం గైకొని, ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ప్రజానీకాన్ని ఒక తీర్మానంలో కోరింది.

జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ మిడతనం వెంకటసుబ్బయ్య, జిల్లాలో జరిగిన కార్యక్రమాన్ని, రాష్ట్ర కార్యవర్గ నిర్ణయాలను వివరించారు.

కోరంకి, నాడ్లద్వారా రు. 500 వసూలు చేసి రాష్ట్ర సంఘానికి ఇవ్వాలని, సమంజసం నెలాఖరుకు మిగిలిన సభ్యత్వం పూర్తి చేయాలని, డిసెంబరు జిల్లాలో రాజకీయ పాఠశాల నడపాలని నిర్ణయించారు.

పొగనట్ల సందర్భంగా కూలిరేట్ల పెంపుదలకు కృషి చేయాలని తీర్మానించారు.

అదికదరం వ్యతిరేకోద్యమాన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరించ తేసేందుకు 60 గ్రామాలలో కేంద్రీకరించి పని చేయాలని కార్యక్రమం తీసుకొన్నారు.

మాలెంపాటి బాలభాస్కరరావు, బూరాడ సీతారామయ్య, తక్కా మాలకొండయ్య, అలెండీల మృతికి సంతాపం ప్రకటించారు.

ఒంగోలు తాలూకా కమ్యూనిస్టు కమిటీ

ఒంగోలులో ఈ నెల 21 వ జరిగిన తాలూకా కమ్యూనిస్టు కమిటీ ఈ నెల 27 న 'ఘెరావో' కార్యక్రమం నిర్వహించేందుకు కార్యక్రమం తీసుకున్నారు.

తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ పి. లక్ష్మయ్య తాలూకాలో యింతవరకు జరిగిన కార్యక్రమాన్ని వివరించారు.

పొగనాట్లు ప్రారంభం కానున్న యీ దశలోనైనా వెంటనే అధికారులు తగిన తక్కువ గైకొని రైతులకు కంట్రోలు దరకు ఎరువులు అందించాలని, పుల్ కమిటీలలో అన్ని పార్టీలు,ప్రజా సంఘాల ప్రతినిధులను తీసుకోవాలని కోరుతూ తీర్మానించారు.

మాలెంపాటి బాలభాస్కరరావు, బూరాడ సీతారామయ్య, అలెండీల మృతికి సంతాపం ప్రకటించారు.

విజయవాడలో పట్టణ యువజన సమాఖ్య కార్యక్రమం

విజయవాడ పట్టణ యువజన సమాఖ్య జనరల్ బాడీ సమావేశం ఈనెల 24న జరిగిన సందర్భంగా, ఈనెల 27వ తేదీన కలెక్టరు కార్యాలయంవద్ద 'ఘెరావో' జరపడానికి కార్యక్రమం తీసుకున్నారు.

శ్రీ షేక్ ఖాసిం అధ్యక్షతన జరిగిన యీ సమావేశంలో ముందుగా పట్టణ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి కాక్రగడ్డ వెంకటనారాయణ, అదికదరం వ్యతిరేకోద్యమం, దీని చుట్టనల గురించి వివరించారు.

29 న సైకిల్ ర్యాలీ

దీని ప్రజలపట్ల సంక్షేభం ప్రకటిస్తూ యీనెల 29న సైకిళ్ళ ప్రదర్శన జరపాలని, అనంతరం ఆ. ర. సం. అధ్యక్షాన జరిగే గోష్ఠిలో పాల్గొనాలని జనరల్‌బాడీ నిర్ణయించింది.

శ్రీమాలెంపాటిబాలభాస్కరరావుకుశోకాన్ని వ్యక్తం చేస్తూ, వెంటనే హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తూ, వారి కుటుంబానికి సానుభూతి ప్రకటిస్తూ తీర్మానించారు. ప్రముఖ కార్మిక నాయకులు శ్రీ బూరాడ సీతారామయ్య, చిలీ అధ్యక్షుడు అలెండీ, చిలీ ప్రజాకవి నెరూదాలకు శోకాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబాలకు సానుభూతి ప్రకటిస్తూ తీర్మానించారు.

24 వేల సభ్యత్వం

ఖమ్మంజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ నిర్ణయం

ఖమ్మం, సెప్టెంబరు 22

జిల్లాలో సంఘ సభ్యత్వం మొత్తం 24 వేలు చేర్పించాలనీ, వరి కోతలు తదుపరి కూలిపెంపుదలకు కృషి చేస్తూ కనీసం 30 గ్రామాలలో సంఘ నిధి కోసం వరికోతలు కోయించాలని ఈ నెల 14 న యిక్కడ జరిగిన జిల్లా వ్యవసాయ కార్మికసంఘ కార్యవర్గ సమావేశం నిర్ణయించింది. గ్రామీణ ప్రాంతాలలో బియ్యం, జొన్నలు మొదలైన ఆహార వస్తువులను చౌకగా అందించాలని ఈ నెల 27 న జిల్లా కేంద్రంలో జరిగే ఘెరావో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సమావేశం పిలుపు యిచ్చింది.

ఇక్కడి మార్క్స్ భవన్‌లో జరిగిన సమావేశానికి శ్రీ వి. భూపతిరావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర సంఘ నిర్ణయాలపై శ్రీ వి. సూర్యనారాయణ రిపోర్టు యిచ్చారు.

గ్రామాలలో శాంతిభద్రతల పరిస్థితి లను వివరించేందుకు జిల్లాలోని 50 గ్రామాలలో దళ ప్రచారాన్ని సాగించాలని సమావేశం నిర్ణయించింది.

మదిర తమ్మ్యూనిస్టు కార్యవర్గ పిలుపు

ఈనెల 27న ఖమ్మంలో జరిగే ఘెరావోను జయప్రదం చేయటానికి పెద్ద ఎత్తున పాల్గొనాలని ఈనెల 17న జరిగిన మదిర తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం పిలుపు యిచ్చింది.

మాలెంపాటి బాలభాస్కరరావు, సజ్జాద్ జహీర్, అలెండీల మృతికి సంతాపం ప్రకటించింది.

ఖమ్మం పట్టణ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల సమావేశం

ఖమ్మం, సెప్టెంబరు 25

పేదప్రజలు నివసించే పేటల్లో ప్రభుత్వం చౌక దుకాణాలు పెట్టాలని, ప్రతి యింటికీ కొత్తగా రేషన్ కార్డులు యిచ్చి ముతక బియ్యం, గోదుమలు, యితర నిత్య జీవితావసర వస్తువులు చౌకగా అందించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఖమ్మం పట్టణ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల సమావేశం తీర్మానించింది.

ఈ సమావేశం మార్క్స్‌భవనంలో ఈ నెల 23 వ తేదీన శ్రీ అల్లం నర్సయ్య అధ్యక్షతన జరిగింది. పట్టణ అర్గనైజరు శ్రీ ఎం. సంగయ్య కమ్యూనిస్టుపార్టీజాతీయ సమితి నిర్ణయాలు, ఆహార అందోళన గురించి వివరించారు. అన్నిశాఖల కార్యదర్శులు రిపోర్టు యిచ్చారు.

పట్టణంలో మంచి నీటి సదుపాయం కలిగించాలని, కరెంటు లైట్లు వేదరపేటల్లో వేయించాలని, రోడ్లు బాగుచేయించాలని మున్సిపల్ కౌన్సిల్‌ను కోరుతూ తీర్మానించారు.

ఈనెల 27 న జరిగే 'ఘెరావో' కార్యక్రమానికి పెద్దఎత్తున ప్రజలను సమీకరించాలని కార్యక్రమం తీసుకున్నారు.

ముందుగా మాలెంపాటి బాలభాస్కరరావు, బూరాడ సీతారామయ్య, సజ్జాద్ జహీర్, అలెండీల మృతికి సంతాపం ప్రకటించారు.

పిఠాపురం తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ సమావేశం

కొత్తపల్లి, సెప్టెంబరు 23

తూర్పు గోదావరిజిల్లా పిఠాపురంతాలూకా వ్యవసాయ కార్మిక సంఘ విస్తృత సమావేశం ఈనెల 18 న పిఠాపురంలో శ్రీ పెమగాండ వెంకటరత్నం అధ్యక్షతన జరిగింది. 100 మంది హాజరయ్యారు.

ముందుగా శ్రీ బాలభాస్కరరావుకు జోహార్లర్పించారు.

తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ విట్టాడ చిన్న తాలూకాలో అదికదరకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాన్ని వివరించారు.

వరికోతలలో హెచ్చుకూలి సాధించేందుకు కృషి చేయాలని, డిసెంబరు నెలనాటికి పిఠాపురం తాలూకాలో 5 వేల సభ్యత్వం పూర్తిచేయాలని, జిల్లా కేంద్రమైన కాకినాడలో ఈ నెల 27 న ఘెరావో కార్యక్రమానికి ఎక్కువగా వ్యవసాయ కార్మికులను సమీకరించాలని తీర్మానించారు.

మాధవపురంలో బందరు సాగునీరాలకు వెంటనే నీళ్లు విడవాలని ప్రభుత్వాన్ని కోరారు.

నరసన్నపేట తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం

నరసన్నపేట, సెప్టెంబరు 23

శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం యీ నెల 20 న శ్రీ ఎం. వి. దసుంజయరావు అధ్యక్షతన జరిగింది.

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పైల కృష్ణమూర్తి ప్రస్తుత పరిస్థితి, పార్టీ కార్యక్రమం వివరించారు.

వేతనసవరణలలోపిన్నింటిపేటపరియాలో ఆరుసెంటర్లలో బ్రదకటలు ఏర్పాటుచేసి రు. 2 వేల పార్టీ నిధి వసూలు చేయాలని నిర్ణయించారు. యువజనసంఘ సభ్యత్వం పెంచి చేర్పించాలని నిర్ణయించారు.

రైతాంగానికి అప్పులు యిప్పించాలని, గ్రామానికొక చౌకడిపో పెట్టి, కిలోబియ్యం రూపాయికి అమ్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ నెల 27 న శ్రీకాకుళం జిల్లా కలెక్టరు ఆఫీసుముందు జరిగే ఘెరావో కార్యక్రమానికి తాలూకా నుండి 50 మంది వెళ్ళాలని నిర్ణయించారు.

25 బస్తాల బియ్యం అమ్మకం

నిడదవోలు, సెప్టెంబరు 21

ఖమ్మంజిల్లా మదిరలో ఈనెల 17 న కిలో రూ పాయి చొప్పున 25 బస్తాల బియ్యాన్ని కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలు అమ్మించారు.

జూదరుల పట్టివేత

కొత్తగూడెంలో

కొత్తగూడెం, సెప్టెంబరు 26

కొత్తగూడెం పట్టణంలోని మెయిన్ బజారులో గల కిరణ్‌స్టోర్సు అనే పేరుగల షాపు గత కొంచె సంవత్సరాలుగా పగలంతా షాపుగాను, రాత్రి పేకాట క్లబ్‌గాను నడుస్తున్నది.

ఈ నెల 21 శుక్రవారం రాత్రి 3 గంటలకు డి. యస్. పి. పర్కిల్ ఇన్స్‌పెక్టరు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు, తమ సిబ్బందితో దాడి జరిపి 9 మందిని అరెస్టుచేసి రు. 200 రబ్బు స్వాధీనం చేసుకున్నారు.

వీరిని బెయిల్‌పై విడిచి పెట్టటం జరిగింది. కేసు మాపికి వలుకుబడి గల వారు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు.

టికెట్ లేని 70 మంది పట్టివేత

ఒంగోలు, సెప్టెంబరు 24

విజయవాడ టికెట్ చెకింగ్‌స్టాఫు ఈ నెల 23 రాత్రి ఒంగోలు రైల్వే స్టేషన్‌లో 70 మంది టికెట్ లేని ప్రయాణీకులను పట్టుకొని అందులో 20 మంది నుండి రు. 500 వసూలుచేసి వదిలిపెట్టారు. మిగిలిన 50 మందిని రైల్వే పోలీసులకు ముందు ప్రవేశపెట్టగా వారికి ఒకవారం మొదలు ఒకనెల వరకు జైలుశిక్ష విధించారు.

220 బస్తాల అమోనియా పట్టివేత

టంగుటూరు రైల్వేస్టేషన్‌లో

ఒంగోలు, సెప్టెంబరు 24

ఈ నెల 23న ఒంగోలు తాలూకా టంగుటూరు రైల్వే స్టేషన్‌లో 220 బస్తాల అమోనియం సల్ఫేటును ఒంగోలు వ్యవసాయాధికారి పబ్లిక్ డిస్ట్రిబ్యూటర్ రెడ్డి పట్టుకున్నారు.

బస్తా ఒక్కింటికి వంద కిలోల చొప్పున ఎరువులు గలవీని అరీదు బ్లాకులో రు. 200 వుంది. పొగతోటలు వేసే కరణం మంచి పోకముందే దీనిని కంట్రోలు రేటుకు అమ్మాలని ప్రజలు కోరుతున్నారు.

పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం

పొదిలి, సెప్టెంబరు 15

పొదిలి సమితి, పెదారిడ్ల గ్రామంలో పాఠశాల నూతన భవనమునకు సమితి అధ్యక్షులు శ్రీ యస్. కాశిరెడ్డి యీనెల 7 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భములో మీటింగు చేయబడిన ఒక బహిరంగసభలో సభాధ్యక్షులు శ్రీ యస్. కాశిరెడ్డిమాట్లాడుతూ పొదిలి, కనిగిరి మరియు దర్శి తాలూకాలు ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ మొత్తంమీదనే మరి వెనుకబడిన తాలూకాలని, వీటిఅభివృద్ధికొరకు ప్రభుత్వం యింతో కృషి చేయవలసియున్నదన్నారు.

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ వెంకటేశ్వరరావు అభివృద్ధి కార్యక్రమముల గురించి వివరించారు.

శ్రీ యస్. కాశిరెడ్డి ప్రభుత్వం సరఫరా చేసిన పీటెలను వీరవారికి పంచిపెట్టారు.

గ్రామసర్పంచ్ శ్రీ యం. మునలారెడ్డి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

బూరాడ కుటుంబ సహాయ నిధికి విరాళాలు

కార్మిక నాయకుల, పురప్రముఖుల విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబరు 25

ఎ. పి. టి. యు. సి. కార్యదర్శి, కమ్యూనిస్టు నాయకులు శ్రీ బూరాడ సీతారామయ్య కుటుంబ సహాయ నిధికి విరివిగా విరాళా లిచ్చి తోడ్పడాల్సిందిగా వివిధ ట్రేడ్ యూనియన్లకు చెందిన నాయకులు, పుర ప్రముఖులు ఒక ప్రకటనలో ప్రజలకు, కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

ఆ ప్రకటనలో యిలా పేర్కొన్నారు:

శ్రీబూరాడ సీతారామయ్య 1925 సంవత్సరంలో రైల్వే కార్మికుని ఇంట జన్మించి, అతిక్లిష్టమైన హైస్కూలు విద్య పూర్తిచేశారు. విద్యార్థి దశలోనే బాలసంఘ రాజకీయాలపై పుట్టుగ్గి, అనేక విద్యార్థి పోరాటాలలో దాస్యాన్నుయ్యారు. పిన్న వయస్సులోనే తండ్రిని కోల్పోయి, అనేక ఆర్థిక, యిబ్బందులకు గురౌతూ కూడా, తనకువచ్చిన రైల్వే ఉద్యోగమును వైతమువిత్కరించుకుని కార్మిక సంఘాల నిర్వహణకే తన జీవితాన్ని అంకితం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్బంధ విధానానికి గురై 1948 నుండి 51 వరకు కడలూరు జైలులో నిర్బంధింపబడ్డారు. జైలులో వుండగ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన వచ్చిన ప్రభుత్వ నిర్బంధ వ్యతిరేక పోరాటాల్లో వీరోచితంగా పాల్గొన్నారు.

విడుదలై వచ్చిన తర్వాత తిరిగి కార్మికోద్యమాన్ని సంఘటితపరచడానికి, ముఖ్యంగా మునిసిపల్, మెడికల్, రైల్వే, న్యూస్‌పేపర్ రంగాలలో కార్మికుల హక్కుల సాధనకై తీవ్రంగా కృషిచేశారు.

కార్మిక సంఘాలలో పనిచేయుటతోపాటు, విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ సభ్యులుగా రెండుదఫాలు ఎన్నుకోబడి, పౌరసమస్యలపై ఎనలేనికృషిచేశారు. తిరిగి 1964 డిసెంబరు నుండి 1968 మార్చి ఆఖరువరకు డిప్యూటీ మేయరుగా ప్రజాజీవితం గడిపారు. పార్టీలో వచ్చిన చీలిక పరిణామంగా కార్మికోద్యమం కూడా రెండు శిబిరాలుగా విడిపడిన సందర్భంలో, రాష్ట్రంలో ఐక్యకార్మికోద్యమ నిర్మాణానికి కృషిచేశారు. ఈ అవిరళ కృషిలో తన ఆరోగ్యమును కూడా కోల్పోయి ఈ నెల 18 వ తేదీన క్యాన్సర్ వ్యాధితో తన 48 వ యేట అకాలమరణం చెందారు.

తల్లి, భార్య, 7 గురు పిల్లలను, వారితోపాటు అశేష గ్రామికజనాన్ని దుఃఖసాగరంలో ముంచారు.

తన యావజ్జీవితాన్ని పీడిత ప్రజల సేవలకై వెచ్చించిన "శ్రీ బూరాడ కుటుంబ సహాయ నిధికి" విరివిగా విరాళా లివ్వవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

ఈ విజ్ఞప్తిపై ఈ క్రిందివారు సంతకాలు చేశారు.

దాసరి నాగభూషణరావు, ఉప్పులపాటి, రామచంద్రదాసు, శ్రీపంతి సుబ్బారావు డాక్టర్. రాజబహదూర్ గౌడ్, ఎం. వి. ఎస్. కవర్తి, జోస్యభట్ల సత్యనారాయణ, పొన్నం వీరరామచంద్రయ్య, పి. శేషరావు, పి. శ్రీరామమూర్తి, టి. వెంకటేశ్వరరావు, కొపరాజు రామిరెడ్డి, నూర్ మహమ్మద్, రాయన గురువులు, డి. కాయిదాస, మహమూద్ ఖాన్, సురాజ రాములు, సి. హెచ్. శివరామశర్మ, వి. జి.దాలకృష్ణ, కె. సి. యేసోబు, టి.ఎన్. నరసింహమూర్తి ఎం. పోతరాజు, తుపాకుల సింహాచలం.

భీమవరం వార్తలు

యథేచ్ఛగా కల్తీ వ్యాపారం

భీమవరం, సెప్టెంబరు 22

భీమవరంలో కల్తీ వ్యాపారం యథేచ్ఛగా సాగుతున్నది. తిను పదార్థాలన్నీ కల్తీచేసి అమ్ముతున్నారు.

ఈ విషయమై అదికదరం నిరోధక అఖిల పక్ష కమిటీ తరపున మున్సిపల్ స్పెషల్ ఆఫీసరుకు పిటీషన్ యివ్వటం కూడా జరిగింది. యింతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదు.

ఇటీవల తాలూకా కమ్యూనిస్టు నాయకులు కల్తీ మైదాను పట్టుకొని తహశీల్దారుకు అప్పగించారు.

ఇంతవరకు కాంపెర్స్ తీయటంగానీ, యీ కల్తీని అరికట్టేందుకు మరే చర్య అయినా తీసుకోవటంగానీ జరగలేదు. కనుక తక్షణమే చర్యలు గైకొనాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

800 విధి లైట్లు వెలగని దుస్థితి

భీమవరం పట్టణంలో మొత్తం 1434విధి లైట్లు వుంటే, అందులో 800 లైట్లు వెలగని దుస్థితి ఏర్పడింది. ఏ. ఏ. రోడ్డులో 2 వల్లంగులు అసలు లైట్లులేవు. తాలూకా ఆఫీసు రోడ్డులో గొల్లలకోటేరు రోడ్డులో ప్రధానమైన వీధులలో లైట్లు లేక ప్రజలు చాలా యిబ్బందులకు గురవుతున్నారు. ఇక చిన్న వీధుల సంగతి చెప్పనక్కరలేదు.

మున్సిపల్ స్పెషల్ ఆఫీసరుకు, ఎలక్ట్రికల్ ఎ. ఇ. కి ఎన్నిసార్లు చెప్పినా దీనిని పట్టించుకోలేదు. ఈ పరిస్థితిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జనరల్‌బాడీ

భీమవరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం శ్రీ ఎస్. సుబ్బారావు అధ్యక్షతన యిటీవల జరిగింది.

ముందుగా మాలెంపాటి బాల భాస్కరరావు, సజ్జాద్ జహీర్, అలెండీల మృతికి సంతాప సూచకంగా రెండు నిముషాలు మౌనం పాటించారు.

భీమవరం మున్సిపల్ స్పెషలాఫీసరు, శానిటరీ ఇనస్పెక్టర్లు కలసి పగ సాధించుగా కార్మికులపై అదనపు పనిభారం మోపటాన్ని శ్రీ వీరబల్లి సత్యనారాయణ తీవ్రంగా విమర్శించారు.

అనంతరం 11 మందితో నూతన కార్యవర్గం ఏర్పడింది. శ్రీ వి. ఎ రావు అధ్యక్షులుగా, శ్రీ ఎం. శాస్త్రారావు కార్యదర్శిగా, శ్రీ ఎ. అప్పారావు సహాయ కార్యదర్శిగా, శ్రీ డి. చిన్నయ్య కోశాధికారిగా ఎన్నుకోబడ్డారు.

మైనారిటీ వర్గాల కాంగ్రెసు మహాసభ

భీమవరంలో ఈ నెల 16 న చేపట్టబడిన షెడ్యూల్డ్ తరగతుల కాంగ్రెసు మహాసభ శ్రీ జి. రంగారావు అధ్యక్షతన జరిగింది. తాలూకా అధ్యక్షులుగా శ్రీ ఎస్. జయానందరావు, పట్టణ అధ్యక్షులుగా శ్రీ షేక్ దావూద్ ఎన్నుకోబడ్డారు.

సిమెంటు బ్లాక్‌మార్కెట్

భీమవరంతాలూకా వీరవాసరంలో ఒక వ్యాపారస్తుడు తన కొత్త యింటి నిర్మాణమునకు గవర్నమెంటు వద్ద కంట్రోలు దరకు 400 బస్తాలు సిమెంటు తెచ్చి వాటిలో 100 బస్తాలు పీకటి బజారులో ఈనెల 8 వ తేదీరాత్రి లారీద్వారా ఎగుమతి చేశాడు. మిగిలిన బస్తాలు చాలా భాగం బ్లాకుమార్కెట్టులో అమ్మినట్లుగా ప్రజలు చెప్పుకొంటున్నారు. ఇంతే కాకుండా తహశీల్దారువద్ద బియ్యం, గోదుమలు, రవ్వ, పిండి మొదలగు జీవితావసర వస్తువులు తెచ్చి ప్రజలకు కంట్రోలు రేట్లకు అమ్మకుండా బ్లాక్‌లోనే అమ్ముతున్నారు.

గ్రంథాలయోద్యోగులు త్వరలో సమ్మెకు సిద్ధం

కడప, సెప్టెంబరు 20

గ్రంథాలయోద్యోగులు త్వరలో సమ్మెకు సిద్ధం కావలసిన అవసరమెంతైనా వుందనే విషయాన్ని గుర్తించి, పోరాటం పైపుగా అందరూ బద్ధం కావలసిందిగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయోద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. గోపినాథ్, కడపజిల్లా గ్రంథాలయోద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ వి. రాధాకృష్ణరాజు ఒక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

రెండు దశాబ్దాలుగా జిల్లా గ్రంథాలయ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీసు పరిస్థితులూనూ, జీతభత్యాలూనూ, విజ్ఞాన త్రవారానికి గ్రంథాలయాల్లో తగు పనులు గాని ప్రభుత్వం కల్పించలేదనీ, పాత చింతకాయ పచ్చడిలాంటి గ్రంథాలయ శాసనం ఎన్ని విజ్ఞప్తులు చేసినా అద్యుదయకరంగా మార్చబడలేదని పేర్కొన్నారు.

ప్రస్తుతం వివిధ జిల్లాలలోని గ్రంథాలయోద్యోగులు మూడు మాసాలు మొదలు ఐదు మాసాలవరకు పూర్తిగా జీతాలులేకుండా అర్థాకలితో అలమటిస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు మొండికేసి కూచుందని, కాన్సి జిల్లాలోని ఉద్యోగులు దీర్ఘకాలాధారపడ సహించలేక సమ్మెకు తయారు కావాలని సూచిస్తున్నారని, వాస్తవంగా కూడా అలజడి, ఆందోళన పోరాటం లేనిదే ప్రస్తుతం ఏమీ సాధించబడదని చరిత్ర రుజువుచేస్తూందని ప్రకటనలో తెలియజేశారు.

నిత్యం పెచ్చరిల్లుతున్న వివిధ సమస్యలపై ఆందోళన కార్యక్రమాన్ని ప్రారంభించటానికి, అవసరమైతే ఎన్ని త్యాగాలైనా సిద్ధపడి, నిరవధిక సమ్మె చెయ్యటానికి కూడా రాష్ట్ర గ్రంథాలయోద్యోగు లంతా సిద్ధం కావాలని ఆ ప్రకటనలో పిలుపిచ్చారు.

జిల్లా సంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ జి. రాజగోపాల్, రాష్ట్రసంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ కె. యోగా నరసింహులు కూడా ప్రసంగించారు.

కవి సన్మానం

గుంటూరు, సెప్టెంబరు 21

స్థానిక ఆంధ్ర బూరదర్శన్ వి. ఇడి. కళాశాలలో కవి శ్రీ కె. సి. జాన్‌కు శ్రీ ఎం. రాజగోపాలరావు అధ్యక్షతన యీ నెల 15 వ సన్మానం జరిగింది.

శ్రీ జాన్ "ప్రేమ స్వరూపి" అనే తన కావ్యాన్ని ప్రిన్సిపాల్ శ్రీ జి. ఎల్. జెన్నిక్ అంకితమిచ్చారు. కడుగు శ్రీ జాన్ కావ్య గుణాలను వివరించి ఆయనకు "భక్తకవి భూషణ" బిరుదునిచ్చారు. శ్రీ పి. హనుమయ్య కవితరచులు మాట్లాడారు. శ్రీ పాలేటి జాకబు శ్రీ జాన్‌కు శాలువతో సన్మానించారు. కృతిభర్త శ్రీ జెన్ని కృతజ్ఞతా పనంగా సన్మానించారు.

యూత్ ఫెడరేషన్ అభ్యర్థి ఎన్నిక

కొత్తగూడెం, సెప్టెంబరు 20

కొత్తగూడెంలోని రుద్రంపూర్ డివిజన్ సంక్షేమశేంద్ర గౌరవ కార్మికునిగా యీనెల 16 న పట్టణ యూత్ ఫెడరేషన్ అభ్యర్థి శ్రీ పై. ఏలీషా ఎన్నికయ్యారు.

ఈయనకు 154 ఓట్లు రాగా శ్రీ షేక్ కాలేషా (కాంగ్రెస్)కు 42, శ్రీ కె. వరదరావు (కాశయ్య గ్రూప్)కు 16 ఓట్లు వచ్చాయి.

మంగళాపురం గ్రామ కమ్యూనిస్టు శాఖచే

దివి తాలూకా, మంగళాపురం గ్రామ కమ్యూనిస్టుపార్టీ సభ్యులు జనరల్‌బాడీ ఈనెల 16న సమావేశమై మాలెంపాటి బాల భాస్కరరావు మృతిపట్ల సంతాపం ప్రకటించింది.

ఈనెల 16 న జరిగిన కోడూరువట్టణ కమ్యూనిస్టుపార్టీ శాఖ మహాసభ అలెండీ, బాలభాస్కరరావు, సజ్జాద్‌జహీర్‌ల మృతిపట్ల సంతాపం ప్రకటించింది.

ఈ నెల 15న జరిగిన పామర్రు గ్రామ కమ్యూనిస్టుపార్టీ మహాసభ అలెండీ, సజ్జాద్ జహీర్, మాలెంపాటి బాల భాస్కరరావుల మృతిపట్ల సంతాపం ప్రకటించింది.

పెడుగురాళ్ళలో ప్రదర్శన

డాక్టర్ అలెండీ హత్యను, చిలీ సైనిక తిరుగుబాటును ఖండిస్తూ ఈ నెల 20 న పెడుగురాళ్లలో యువజన సమాఖ్య ఆధ్వర్యాన నిరసన ప్రదర్శన జరిగింది.

దేవుని గుడిలో దొంగతనం

మదిర, సెప్టెంబరు 21

ఖమ్మం జిల్లా మదిరలోని రామాలయంలో ఈనెల 18 రాత్రి దొంగలువడి దాదాపు రు. 3 వేల విలువ గల వస్తువులను దొంగిలించారు.

పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ గౌడ్ ఎన్నిక

ఇ. యస్. ఐ. యూనియన్ అధ్యక్షులుగా

హైదరాబాదు, సెప్టెంబరు 24

ఇ. యస్. ఐ. కార్పొరేషన్ స్టాఫ్ యూనియన్ అధ్యక్షులుగా డాక్టర్ రాజబహదూర్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు మీర్ అప్జల్‌అలీ, యం. వి. రావు ప్రధాన కార్యదర్శిగా శ్రీ యం. భీష్మాచార్య సంయుక్త కార్యదర్శులుగా శ్రీయుతులు పి. ఆర్. కె. మూర్తి, వి. యస్. రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా శ్రీయుతులు పి. ఎస్. పి. ప్రసాద్, పి.ఆర్ రావులు, కోశాధికారిగా శ్రీ పి. ప్రేమ్‌సాగర్ ఎన్నికయ్యారు.

ఈ యూనియన్‌కు చెందిన కౌన్సిల్ ప్రతినిధుల సమావేశం ఈ నెల 21 న జరిగింది.

ఫిషర్‌పై పోటీకి సిద్ధమౌతున్న స్పాస్కీ

మాస్కో, సెప్టెంబరు 24

మాస్కో చెస్ క్లబ్ పోటీలో వచ్చే దసాబ్రవంత చదరంగం మాజీ ఛాంపియన్ బోరిస్ స్పాస్కీ అమెరికా ఆటగాడు రాబర్టు బైరన్‌ను ఎదుర్కోనున్నాడు.

ఆ ఆటలో గెలిచిన వాడు ప్రపంచ చదరంగం ఛాంపియన్ బాబీ ఫిషర్‌తో పోటీ పడతాడు.

మాస్కో చెస్ క్లబ్ పోటీలో క్వార్టర్ ఫైనల్స్‌కు నిర్ణయించబడిన ఇతర ఆటలు ఇలా ఉన్నాయి:

ప్రపంచ చదరంగం మాజీ ఛాంపియన్ టిగ్రాన్ పెట్రోస్యాన్ (సోవియట్), లాజోస్ పోర్టిష్ (హంగరీ), హెన్రిక్ మెకింగ్ (బెల్జియం), విక్టోర్ కోర్చ్నోయ్ (సోవియట్), అనటోలీ కార్పోవ్ (సోవియట్), లెవ్ పాల్సెవ్స్కీ.

నేడే చూడండి!
రాముడే దేవుడు
తపస్వి చూడండి!
పటమట-దుర్గామహల్‌లో 197వ రోజు
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
తాత-మనవడు
నిర్మాత: కె. రాఘవ
కథ, మాటలు: శ్రీనివాసు-పరుచూరి
పాటలు: నారాయణరావు
తారకరామం బెజ్జం
నేటికియువతరమే కాదు
మధ్యతరం కూడా
'శభాష్!' అన్నారు.....
చూడండి!...
శ్రీధర్-టిపిఆర్ కంబైన్స్
మైనరుబాబు
నిర్మాత: తాపేదారు కాశీరావు
సంగీతం: టి. చలపతిరావు
నవయుగ
శ్రీవిజయరాజేశ్వరరావు
సరసాలైన సంగీతం
అలరించిన చిత్రం!
తపస్వి చూడండి!
నేరము శిక్ష
సెప్టెంబర్ 28 విడుదల!
ఆంధ్రులందరినీ ఆకర్షించి ఆనందతోలికలతో ఓలలాడించే చిత్రం!
పౌరాణికులకు ఆనందగానాలు...
సంగీత ప్రియులకు మధుర గానాలు...
సమశ్రీ భానుమతి అలరించిన మరొక కానుక!
భరత పిక్చర్స్
విచిత్ర వివాహం
భానుమతి రామకృష్ణ
నవయుగ

నేటి రాత్రి గం. 9-30 ని.లకు వివిధభారతిలో "విచిత్ర వివాహం" ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి!

1. పొత్సాహక చిత్రకళాకారులకు గొప్ప అవకాశము: జీవితమును ప్రతిబింబించేస్తూ ఆధునిక చిత్రకళారీతులలో తైలవర్ణ చిత్రములు.
2. ఆధునిక చిత్రకళారీతులలో రిప్రజెంటేషనల్ మరియు నాన్ రిప్రజెంటేషనల్ కటకంలో పద్దతిన వేసిన మూడు రంగుల పోస్టర్ల డిజైన్లు.
3. ఆధునిక నైరూప్యపద్ధతిలో 3 రంగులలో రేఖచిత్ర డిజైన్లు కావలెను.

వివరములకు: ఎకాడమి ఆఫ్ ఆర్ట్స్ క్లబ్, మధు మహల్, విజయవాడ-520010.



Raka PENS & BALL PENS
MANUFACTURED BY